Vol. IX
No. 2



19 th November 195
(Tuesday)

Andhra Pradesh Legislative Assembly Debates

Official Report

The
Andhra Pradesh Legislative Assembly Debates

[*Part II-Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Twentieth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Tuesday, the 19th November, 1957

The House met at Half Past Eight of the Clock

[*Mr Speaker in the Chair*]

QUESTIONS AND ANSWERS

[*See Part I*]

BUSINESS OF THE HOUSE

Mr Speaker - I have to inform the House that the business for the House has been fixed as follows

20-11-57 Wednesday	Morning	(As already fixed)
	Evening	Non-official Business i) Dowry Prohibition Bill (to be continued and finished) ii) Resolution re Separate Railway Zone for Andhra Pradesh

21-11-57 Thursday	Morning	(As already fixed)
	Evening-	i) Andhra Inams (Abolition and Conversion into Ryotwari) Rules, 1957
		ii) Andhra (Inam) Tenants Restoration to Possession Rules, 1957
		iii) Amendments to Assembly Rules
22-11-57 Friday	Morning	The Andhra Pradesh Urban Buildings Taxation Bill, 1957

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) - Educationకు సంబంధించి, రెండు గంటలు డిబేటు కావలెనని, రూలు 70 క్రింద ఒక నోటీసు పంపినాను చాలా రోజులైనది

మిస్టర్ స్పీకర్ - డిబేటు allow చేయటం లేదు కారణాలు రేపు తెలుపుతాను

శ్రీ బి శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్) - ఈనాం రూల్సు ఎల్లుండి చర్చిస్తామన్నారు. రూల్సుకు అమెండుమెంటు కాపిలు అందజేయలేదు

మిస్టర్ స్పీకర్ - రూల్సు గజెటులో ప్రకటించారు హౌసులో బల్లమీద పెట్టారు ఆమెండ్‌మెంట్సు సర్క్యులేట్ చేస్తారు

THE ANDHRA PRADESH LAND REVENUE (SURCHARGE) BILL, 1957

Mr. Speaker - Now, we shall begin second reading of the Andhra Pradesh Land Revenue (Surcharge) Bill, 1957. We shall begin with clause 2.

Sri P. Sundarayya (Gannavaram) - Sir, Clause 2 relates to definitions. So, I request you to take up clause 2 at the end.

Mr Speaker - I have no objection Let us take up clause 3

CLAUSE 3

Sri P Narasing Rao (Huzurabad-General) - *Mr Speaker*, Sir, I beg to move -

"In line 3 of clause 3, for words and figures, '1st July 1957' substitute the words and figures '1st July 1958'

Mr Speaker - Motion moved,

శ్రీ పి నరసింగరావు - అధ్యక్షా, ఈ బిల్లు 'at once' అమలులోకి వస్తుందని, అమలులోకి రావటంతోనే, 1st జులై 1957 సం॥తో ఆరంభం అయ్యే ఫసలీ నుంచి వసూలు చేయబడే శిస్తుమీద యీ సర్‌చార్జీ విధించబడుతుందని ఉన్నది. అయితే చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, యీ సంవత్సరం పంటలు కొన్ని ప్రాంతాలలో అధిక వర్షాల వల్ల, కొన్ని ప్రాంతాలలో వర్షాలు లేనందువల్ల, పాడైపోయినవని, అందువల్ల ఈ బిల్లు 1st July 1957 నుంచి అమలులోనికి తేకూడదని చెప్పారు కాని ప్రభుత్వానికి సంఖ్యాబలము ఎక్కువ ఉన్నది కాబట్టి ఈ బిల్లును యీనాడె పాస్ చేయాలని వారు ప్రయత్నిస్తున్నారు వారి ప్రయత్నం ఫలిస్తుందికూడ అయినా ఈ ఫసలీ సంవత్సరం ఆఖరువరకైనా ఈ సర్‌చార్జి వేయకుండా 1958 జూలై నుంచి ఆరంభం అయ్యే ఫసలీ సంవత్సరం నుంచి యీ సర్‌చార్జీ విధించవలెనని నేను సవరణ యిచ్చాను కనీసం అంతవరకైనా వాయిదా వేసి, నా సవరణను అంగీకరిస్తారని ఆశిస్తున్నాను

శ్రీ కె యల్ నరసింహారావు (ఎల్లందు-జనరల్) - అధ్యక్షా! ఈ సవరణ తీసుకువచ్చుటకు కారణం—యీ చట్టాన్ని నవంబరులో pass చేస్తూ 1st July 1957 నుంచి వర్తిస్తుందని చెప్పటం జరిగింది పునాస పంటలు ఏవైతే యిదివరకే పోయినవో, వాటికికూడ యిది వర్తిస్తుందనే రీతిగా దీనిని తయారు చేశారు. ఈమధ్య పైరులు చెడిపోయిన సందర్భంలో దేశం మొత్తంమీద ఆందోళన బయలుదేరింది దెబ్బతిన్న పంటలకు కూడ సర్‌చార్జీ వసూలు చేయవలెననే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకురావటంకన్న, భవిష్యత్తులో యిది అమలులోకి వస్తుందనే రీతిగా, అనగా 1st July 1958

నుంచి ఎత్తింపేటట్లు చేస్తే వాగుంటుందని యీ సవరణ యివ్వబడింది, కావున మంత్రిగారు ఉదారబుద్ధితో దీనిని అంగీకరిస్తారని ఆశిస్తున్నాను

రెవెన్యూ మంత్రి (శ్రీ కె వెంకటరావు) - ఈ సవరణను అంగీకరించుటకు వీలు లేదు దీనిని ఎచ్చే సంవత్సరంనుంచి అమలు జరపదలచుకుంటే, యిప్పుడే యీ బిల్లును తెచ్చి యింత శ్రమపడవలసిన అవసరం ఉండేది కాదు ఈ సంవత్సరమునకు సంబంధించిన ఆదాయంలోటు పూర్తి చేసుకొనుటకొరకు ఈ బిల్లు పెట్టబడింది కనుక ఈ బిల్లుయొక్క అవసరం చాలా హెచ్చుగా ఉన్నది ఈ అమెండ్‌మెంటును నేను అంగీకరించజాలను

Mr Speaker - The question is

"In line 3 of clause 3, for words and figures
'1st July 1957' substitute the words and figures
'1st July 1958'"

The motion was negatived

Sri P Sundarayya - Sir, I demand a division

The House then divided

Ayes 42, Noes 85,

The motion was negatived

Sri B Srirama Murthy (Vizianagaram) - I beg to move

"In line 5 of clause 3, after the words 'by a person insert the following-

'or persons constituting the same family during that Fasli year in respect of all wet and dry lands held by him in the State of Andhra Pradesh whether under single or joint patta'."

Mr Speaker - Amendment moved

శ్రీ బి శ్రీరామమూర్తి - అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సవరణ. ఈ బిల్లు అంచెలవారీగా వేసేటటువంటి పన్నుకు సంబంధించినది ఇది గ్రేడెడ్‌స్కేల్సు మీద విధిస్తున్నటువంటి పన్నులకు సంబంధించిన బిల్లు కాబట్టి యీ పన్ను

పెద్దవారిపైన హెచ్చు వేసి, చిన్న వారిపైన తక్కువ వేయవలసి ఉన్నది పన్నులు ఇచ్చే శక్తి ఉన్నటువంటి పెద్దవారు యీ పన్నులనుండి తప్పించుకోటానికి వీలులేని పరిస్థితి కల్పించాలి ఆ విధంగా కట్టుదిట్టం చేసేందుకు తగిన క్లాజు యీ బిల్లులో లేకుండాఉంది కుటుంబంలో అన్నదమ్ములపేర, అక్కచెల్లెళ్ళపేర, తండ్రికొడుకులపేర, భార్యబిడ్డల పేర భూములు పంచుకోవటం జరుగుతోంది ఆ పని ఇప్పుడు కొత్తగా జరుగుతున్నది కాదు అది ఏనాడో ప్రారంభమయింది ఈ మధ్య ప్రభుత్వంవారు లాండ్ సెన్సస్ అడగటంతో భూములు పంచుకోవటం మరింత పెరిగింది ఆ విధంగా కలుగుతున్న దుష్ఫలితాలను నిరోధిస్తూ ఇందులో ఒక క్లాజు లేకపోతే, యీ చట్టం నిష్ప్రయోజనము, నిరర్థకము అవుతుంది ఇదిగాక, సర్చార్జి విధించటానికి ఒక్కొక్క రెవిన్యూఫిర్కాలో ఉన్న భూములను మాత్రమే కన్‌సిడరేషన్‌లోకి తీసుకొంటామని చెప్పారు దానివల్ల ప్రయోజనం లేదు ఒక లాండ్‌హోల్డర్‌కు భూమి అనేక ఫిర్కాలలో, అనేక తాలూకాలలో, అనేక జిల్లాలలో ఉండటం తటస్థిస్తుంది అందుచేత రాష్ట్రం మొత్తంమీద ఎక్కడ భూమి ఉన్నప్పటికీ, ఆ భూమినంతా లెక్కకట్టి, ఆ భూమిమీద చెల్లించే పన్నుపైన సర్చార్జి విధించడం అవసరము అందుచేత ఒకే ఒక కుటుంబంలో ఉండె వ్యక్తులకు పేరు వేరుగా ఆ భూమి చెందినప్పటికీ, మొత్తంగా పన్ను పడవలసిఉంటుంది మొత్తం రాష్ట్రంలో ఏ మారుమూల భూమి ఉన్నా, దానిమీద పన్ను పడవలసిఉన్నది

పంచవర్ష ప్రణాళిక అన్నది మన ప్రభుత్వానికి ఒక భగవద్గీత అయింది లోటుబడ్జెట్ ఒక జపమాలిక అయింది అదనపు పన్నులు నిత్యనైవేద్యం అయినవి పన్నులనుండి పెద్దవారిని తప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నించుటను ఎవరూ హర్షించరు ప్రతిఒక్కరు పన్నుచెల్లించే రీతిగా నా సవరణ ఉన్నది ఈ సవరణను మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను నా సవరణను అంగీకరించకపోతే, యీ చట్టం నిరర్థకం అవుతుంది ఇటువంటి నిరర్థకమైన చట్టాన్ని పాస్‌చేసి, ఇష్టమైతే ఏదైనా మ్యూజియమ్‌లో పెట్టమనండి కష్టం ఉన్నట్టయితే బే ఆఫ్ బెంగాల్ లో ముంచమనండి. లేదా, ఇంకా అనురాగంతో ప్రేమ పూర్వకంగా పరిశీలన చేయదలచుకొంటే, దీనికొక గోరీ కట్టవచ్చు. టాజ్‌మహాల్ కాకపోతే, షేక్స్‌మహల్ చేయవచ్చు. అందుచేత, నా సవరణ ప్రభుత్వం అంగీకరించటం చాలా అవసరమని సవినయంగా మనవిచేస్తూ, మంత్రిగారు దీనిని అంగీకరిస్తారని ఆశిస్తున్నాను

శ్రీ ...డి గంగారెడ్డి (ముధోల్) - అధ్యక్షా, ఈ సవరణను ప్రభుత్వం అంగీకరించవలసిఉన్నది ఈ సవరణను తీసుకురావలసిన కారణం ఒకటి ఉన్నది వేల ఎకరాలు కలిగినటువంటి పెద్ద పెద్ద భూస్వాములు ఇవాళ భూమి పంపకాలు చేసుకొంటున్నారు ఆ విధంగా పంపకం చేసుకొని ఖాస్రాఫారంలో వ్రాసుకొంటున్నారు నిజానికి వాళ్ళంతా ఒకే కుటుంబముగా ఉంటూ, ఒకే చోట నివశిస్తున్నారు ఈ పన్నులనుండి తప్పించుకోవాలనే దురుద్దేశంతో వారు యీ విధంగా పంపకం చేసుకొంటూంటే, ప్రభుత్వం వారిని సపోర్టు చేస్తున్నారు ఈ పన్నులనుండి వాళ్ళను తప్పించటానికి వీలుగా యీ బిల్లులో వ్రాయడం జరిగింది ప్రభుత్వానికి డబ్బు వచ్చేందుకు మేము యీ సవరణ పెట్టాము ఒకే ఇంటిలో ఉండి, ఒక చోటే వంటచేసుకొని ఉంటున్నప్పుడు, వేరు వేరు పేర్లలో భూమి ఉన్నట్లు కాగితాల్లో ఉన్నప్పటికీ ఆ మొత్తం భూమి శిస్తు మీద సర్చార్జి విధించాలని యీ సవరణ తీసుకురాబడింది పెద్దపెద్ద భూస్వాములకు అనేక ఫిర్కాలలో భూమి ఉన్నది అందుచేత ఒక ఫిర్కాలో ఉన్న భూమినే లెక్క క్రిందకు తీసుకోకుండా, మొత్తం స్టేటులో ఉండే భూమి నంతా తీసుకొని, ఆ మొత్తం భూమికి ఎంత పన్ను చెల్లిస్తారో, దానిమీద సర్చార్జి వేయాలని యీ సవరణ ఉద్దేశము ప్రభుత్వానికి డబ్బు రావాలంటే, అభివృద్ధి ప్రణాళికలు అమలు జరపబడాలంటే, మేము తీసుకువచ్చిన సవరణను ప్రభుత్వంవారు అంగీకరించాలి మా సవరణలు అంగీకరిస్తే ప్రభుత్వం ఎక్కువ ఆదాయాన్ని రాబట్టె అవకాశం ఉన్నది "తెలిసినాగాని తెలియదాయెనురా, దీని జాలిన మాయ" అని అనుకొంటాను ఈ సవరణ ఒప్పుకోవలసినదిగా మంత్రిగారికి మనవిచేస్తున్నాను

శ్రీ కె వెంకటరావు - అధ్యక్షా, ఈ సవరణగురించి చర్చ రెండుసార్లు జరిగింది ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేసినప్పుడు, నిన్న కన్‌సిడరేషన్ మోషన్‌లోనూ, దీనినిగురించి సభ్యులు మాట్లాడటము, వారికి నేను సమాధానం చెప్పటము జరిగింది అందుచేత యీ సవరణను అంగీకరించటానికి వీలులేదని చెబుతున్నాను

Mr Speaker .- The question is

"In line 5 of clause 3, after the words 'by a person' insert the following

'or persons constituting the same family during that Fasli year in respect of all wet and dry lands held by him in the State of Andhra Pradesh whether under single or joint patta' "

The motion was negatived

Sri Pillalamarri Venkateswarlu - I demand a division Sir

The House then Divided

Ayes 44, Noes . 91

The motion was negatived

Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli) - I beg to move

"In line 5 of clause 3, after the words by a person' insert the following—

'who owns a land with a revenue assessment of more than Rs 100' "

Mr. Speaker - Amendment moved

Sri Vavilala Gopalakrishnayya I beg to move

"In line 5 of clause 3, after the words ' by a person ' insert the following—

' who owns a land with a revenue assessment of more than Rs 50/-' "

Mr. Speaker - Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్షా, ప్రభుత్వము అనుసరిస్తున్న Land Revenue విధానము చూస్తే, అసలు assessment, దాని మీద Surcharge పన్ను, తరువాత Water Cess యివి అన్ని విడి విడిగా విధించడము జరుగుతున్నది ఈ విధముగ వేయడము న్యాయము కాదని నా మొదటి ప్రాతిపదిక నీటితీరువ పన్నువేసి, అందులో నాల్గవవంతు పెంచివేయడమనేది సరియైన పద్ధతి కాదు అదివేసేటట్లైతే, మొత్తము పన్ను మీద వేయాలనే అభిప్రాయము కూడ ఉన్నది. మొత్తముమీద వేసేటట్లైతే,

ఇది చాలమంది పెదరైతులమీద ఎక్కువగ పడుతున్నది గత మద్రాసు ప్రభుత్వములో మొట్టమొదటసారి యిలాంటిది వచ్చినప్పుడు యాభై రూపాయల వరకు మినహాయించే బిల్లును ప్రతిపాదించడము జరిగింది కాని అసలది Land Revenue మాత్రమే యాభై రూపాయలు అయితే సరిపోదు అదికూడ water cess కూడ కలుపుకుని వేయాలనే నా అభిప్రాయము అంటే, మాగాణిభూమి మీద Land Revenue, water cess అంతాకూడ మొత్తము కలుపుకుని వేయాలి అట్లా వేసేటట్లయితే యాభై కాకుండా నూరు రూపాయలవరకు చెల్లించేవారిని మినహాయించాలనే నా సవరణ యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఇలాచేస్తే, సామాన్య రైతాంగము, పన్ను చెల్లించలేనివాళ్ళు కొంతవరకు మినహాయించబడాలనే నేను యీ సవరణ ప్రతిపాదించాను ఒకవేళ నూరు రూపాయలు అంటే ప్రభుత్వమునకు రెవెన్యూ రాకుండా నష్టపడవలసి వస్తుందేమోనని ప్రభుత్వము ఉద్దేశిస్తే, గత మద్రాసు ప్రభుత్వములో ప్రతిపాదించిన రీతిగా యాభై రూపాయల వరకైనా మినహాయించేటట్లు చేయాలని నా అభిప్రాయము అనాడు మద్రాసు ప్రభుత్వము, Assembly, Opposition party వారు ఒప్పుకుని ఉన్నట్లయితే,అది అనాడే ప్యాసు అయి ఉండేది అది 50 రూపాయలు కాదు, నూరు రూపాయలకు పెట్టాలని వాదించబడి, తరువాత అది సెలెక్టు కమిటీలో నిరాకరించబడింది అందువల్ల అది అంతటితో ఆగిపోయింది అటు తరువాత మనము ఆంధ్రరాష్ట్రముకు వచ్చినప్పుడు మరల ఇలాంటిది వచ్చింది, చర్చ గూడ జరిగింది అప్పుడు మొదటిసారిగా బిల్లు పాస్‌కాలేదు కాని 1956 వ సంవత్సరములో అది చిట్టచివరకు ఆచరణలోనికివచ్చింది, చర్చలో ప్రధానంగా భూమిశిస్తుమీదనే వేయాలిఅనేదానిలో ఎవ్వరికీగూడ అభిప్రాయభేదమురాలేదు కాని చిన్నవారి మొదలుకుని వేస్తామని ఎప్పుడైతే అన్నారో, దానికి కొంతమంది ఒప్పుకోలేదు కాని ఇప్పుడు నూరురూపాయలు అంటే, మరల దీనిని oppose చేయాలనే స్థితికి నెట్టుతున్నారు నూరు రూపాయలు అనేది చాలా ఎక్కువ అవుతుందనే అభిప్రాయము సభ్యులకు, మంత్రిగారికి ఉన్నట్లయితే, కనీసము యాభై రూపాయలు శిస్తు చెల్లించేవారికైనా మినహాయిస్తే మంచిది ఈ విధముగ చేయటానికి ఒప్పుకుంటే, సామాన్య రైతాంగమునకు కొంతవరకు సహాయము చేసినట్లవుతుంది ఈ యాభై రూపాయలు అనేది కూడ firka కు పరిమితము చేయవద్దని నా అభిప్రాయము 'firka, జిల్లా, రాష్ట్రం' అనే విషయము మరొక సవరణలో వస్తుంది.

గనుక ఆ సవరణ విషయము వచ్చినప్పుడు మాట్లాడుతాను రాష్ట్రము మొత్తముమీద ఏ వ్యక్తికైనా ఉన్న భూమిశిస్తు అంతా లెక్క కట్టాలిగాని, ఏ firkaకు, ఆ firka లెక్క కట్టుకోవడము సరియైన పద్ధతి కాదు ఇట్లా చేయడములో ఏదైనా అనుమానము ప్రభుత్వానికి కలిగే టట్లయితే, మమ్ములను ఎదురుప్రశ్న వేయవచ్చు

మిస్టర్ స్పీకర్ - ఆ విషయము తరువాత యింకొకసవరణతో వస్తుంది ఇందులో కాదు కనుక యిప్పుడు యీ సవరణను గురించె confine అయి మాట్లాడండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అదేనండి మాట్లాడుతున్నాను యాభై రూపాయలుగురించిన amendment ను గురించి మాట్లాడుతున్నాను ఈ విషయములో వచ్చే చిక్కును, ముందు ముందు ఏమీ రాకుండా ఉండడానికి ముందుగానే చెబుతున్నాను ప్రభుత్వము బహుశ ఏమని అభిప్రాయపడవచ్చు నంటే, నూరు రూపాయలు, యాభై రూపాయలు అంటే, పెద్ద రైతుల నందరినీకూడ రక్షించటానికే మీ amendment అర్థము ఇస్తున్నది అని అడగవచ్చు కాని, నా ఉద్దేశ్యము అదికాదు నా ఉద్దేశ్యములో firka కాకుండా రాష్ట్రవ్యాపితముగ ఏ వ్యక్తికైనా ఉన్న భూమినంతను లెక్క కట్టుకోవాలి అప్పుడు నూరు రూపాయలవారిని మినహాయించాలని అంటు న్నాను ఏ కారణముచేతనైనా నూరు రూపాయలు చాలా ఎక్కువ అనే అభిప్రాయపడేటట్లయితే, కనీసము, యాభై రూపాయలవారినైనా విధిగా మినహాయించవలెనని కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు —ఈ రెండు విషయములనుగురించి యిదివరకే చర్చించ బడింది ఈ రెండూకూడ నిరాకరించబడినవే గనుక, యీ సవరణను నేను ఒప్పుకోవడములేదు అయినను, అనవసరముగ 75% ఉన్న water cess ను కలుపుకోవడము ఎందుకు, పది రూపాయలనుంచి యాభై రూపా యలుగా మార్చుకోవడము ఎందుకు? అది కలపకపోతే, లెక్క కట్టుకుంటే కొంచెము హెచ్చు తగ్గుగా గోపాలకృష్ణయ్యగారి రెండవ కోరికను దృష్టిలో పెట్టుకుని యిప్పుడు అన్ని సెక్షనులలోను మేము పెట్టినప్రకారము ఒప్పు కున్నట్లయితే, అప్పుడు అది సఫలీకృతము అవుతుంది. ఎందుకంటే ¼ అంటే 10 ని నాలుగుతో హెచ్చిస్తే నలభై అవుతుంది అది basical గా exclude అవుతుందన్నమాట-

శ్రీ పి సుందరయ్య - అలాంటప్పుడు మెట్టభూములన్నింటిమీద పడుతుందా ?

శ్రీ కె వెంకటరావు - అలాంటి స్కీము యీ బిల్లులోనే లేదు

శ్రీ పి సుందరయ్య - ఆ స్కీము యిందులో లేదు గనుకనే, దీనిని మార్చాలని కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు - దీనిని గురించి ఇప్పుడు సమాధానము ఏమీ చెప్పడము లేదు వావిలాల గోపాలకృష్ణయ్య గారు అడిగిన దానికే ఇది నా జవాబుగాని, సుందరయ్య గారి మనస్సులో ఉన్నదానికి జవాబు ఇదికాదు గోపాలకృష్ణయ్య గారి amendment కే యిది సమాధానము ఇక మిగిలిన విషయాలు ఏవైనా ఉంటే, అవి వచ్చినప్పుడు వాటికి అవసరమైతే సమాధానము చెబుతాను అందువల్ల యిప్పుడు గోపాలకృష్ణయ్య గారి సవరణను నేను అంగీకరించడము లేదు

Mr Speaker - The question is

"In line 5 of clause 3, after the words 'by a person' insert the following-

'who owns a land with a revenue assessment of more than Rs 100' "

The motion was negatived

Sri P. Sundarayya - I demand a division, Sir

The House then divided

Ayes 44, Noes . 83

The motion was negatived

Mr Speaker - The question is ·

"In line 5 of clause 3, after the words 'by a person' insert the following-

'who owns a land with a revenue assessment of more than Rs 50/-' "

The motion was negatived

(PAUSE)

Sri Vavilala Gopalakrishnayya - I demand a division

Mr. Speaker - It is too late now

Sri Vavilala Gopalakrishnayya - It is being repeated, from the very beginning, I am demanding a division

The House then divided

[Hon Members Sri P Gunnayya, Sri V K Naik and Sri P Siramulu were found not to be in their seats, though present in the House, and the Speaker directed that these three should be excluded from counting]

[Just when the division bell stopped, an hon Member entered the House, but could not take his seat The Speaker directed that he should not enter the House and participate in the voting]

The Minister for Local Administration (Sri K.Brahmananda Reddi) - Because the Member entered the precincts of the House, though not in his seat, he is entitled to take part in voting

Mr Speaker - If that is so, he can take part in voting

Ayes 44, Noes 86

The motion was negatived

Sri M Nagi Reddi (Macherla) - I beg to move

" In line 6 of clause 3, after the words ' held by him ' insert the following—

' and his family consisting of husband and wife, unmarried daughters,' minor sons, sons who attained

majority but not yet partitioned or of mother and father or of any other relative dependant upon the land--holder' ”

Mr Speaker – Motion moved

శ్రీ యం. నాగిరెడ్డి — అధ్యక్షా, మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన భూములనుకూడా లెక్కలోకి తీసుకోవాలని యీ సవరణ తీసుకొని రావడం లోని ఉద్దేశం అంతేకాకుండా family అంటే చాలా అర్థాలు తీస్తారనే వుద్దేశ్యంతోటి, న్యాయంగా familyలో వుండేవారిని, minor కొడుకులను గాని, అదేవిధంగా భార్య,యజమానిమీద ఆధారపడే బంధువులను కలుపుకొని ఒక కుటుంబంగా లెక్కలోకి తీసుకోవాలని నా సవరణలోని ప్రధాన ఉద్దేశ్యం. 20 ఎకరాలపైన లెక్కలడుగుతూ చేసిన ఆర్డినెన్సువల్ల భూములను విభాగాలు చేసుకుని భార్యల పేర, కూతుర్ల పేర పెట్టడం జరుగుతున్నది ఈ విషయం ప్రభుత్వపక్షంవారు కూడా చెబుతూ వచ్చారు ఒక వైపు ఆదాయం రావాలని చెబుతూ,ప్రతిపక్షం యిచ్చే సరైన సూచనలను ప్రభుత్వం అంగీకరించకుండా, మోయగలిగిన వారి మీద పన్ను వేయకుండా, ఎవరయితే తమ బంధువుల పేర, కుటుంబంలోనివారి పేర పెట్టి ఆదాయం ఎక్కువగా సంపాదించ గలుగుతున్నారో వాళ్ళమీద ఎక్కువగా పన్నులు వేయడానికి పూనుకుంటుందా? లేక ఎవరికయితే తక్కువ భూములున్నాయో వారిమీద అణా పైసలతో సహా రాబట్టడానికి ప్రభుత్వం పూనుకుంటున్నదా? అనేది స్పష్టంగా కనబడుతున్నది ఒక వైపున socialistic pattern of society నిర్మిస్తామని అంటున్నారు ప్రణాళిక జయప్రదం కావాలంటే పన్నులువేయక తప్పదంటున్నారు కాని పన్నులువేసే gradation తప్పు అని మేము చెబుతున్నాము ఆ వేసిన gradation ప్రకారం అయినాసరే వున్నటువంటి వారినుండి రాబట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుందా లేదా అంటే ఎక్కువ భూములున్నవారు కుటుంబంపేర, అనేకమంది పేర బినామీ విక్రయాలు చేసిన భూములపైన ఆ డబ్బును రాబట్టుకోడానికి ప్రభుత్వం పూనుకోవడంలేదు ఇది పునాదిగా చేసుకున్నప్పుడు యివాళ కుటుంబం మీద వున్న పన్నులను సక్రమంగా రాబట్టుకోవడానికి పూనుకోలేని ప్రభుత్వం రేపు భూసంస్కరణలను తీసుకొని వస్తుందా అనే అనుమానం ప్రజలలో స్పష్టంగా వుంది. అందువల్ల నేడు పన్నులను సక్రమంగా రాబట్టడానికి ప్రభుత్వం పూనుకుంటే రాష్ట్రఆదాయము

పెరుగుతుంది అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన డబ్బు ఎవరిమీద రాబట్టడానికి అవకాశాలున్నాయో వారినుంచి ప్రభుత్వం రాబడుతుందా అనే అనుమానం ప్రజలకు వుంటుంది రెండోవైపున రేపు వారు తీసుకుని వచ్చే భూసంస్కరణలలో కుటుంబం మొత్తం అందరిమీద వుండే భూమిని ప్రభుత్వం లెక్కలోకి తీసుకుంటుంది కాబట్టి బినామి విక్రయాలు చేసుకున్నా లాభంలేదనీ, అందువల్ల ప్రభుత్వం భూసంస్కరణలు తప్పకుండా తీసుకుని వస్తుందనే విశ్వాసం కూడా ప్రజలకు కలగడానికి అవకాశం ఏర్పడుతుంది. అందుచేత యీ సవరణ అంగీకరించాలని "family" అనేదానిక్రింద అందరి పేర వున్నటువంటి భూమిఅని అంగీకరించాలనే దృష్టితో యీసవరణ తీసుకొనివస్తున్నాను తప్పనిసరిగా మంత్రిగారు దీనిని అంగీకరించవలసినదని విజ్ఞప్తిచేస్తున్నాను

శ్రీ బి వెంకటయ్య - అధ్యక్షా, "family" ఒక యూనిటుగా తీసుకోవాలనే దానికి యింతవరకు ప్రభుత్వం తరఫున చెప్పిన సమాధానం యేమీ లేదు నిన్నకూడా భూసంస్కరణల విషయంలో family అనేది unit గా నిర్ణయించి దాని ప్రకారమే చేయాలని ప్రణాళికాసంఘం నిర్ణయించిందని చెప్పారు ఇంతవరకు ప్రభుత్వం యిచ్చినటువంటి ordinance లో అటువంటిది లేకున్నా ఆవిధంగా family అనేది unit గా తీసుకున్నప్పుడే సమగ్రమైన భూసంస్కరణలు జరగడానికి అవకాశం వుంటుంది అట్లా కేంద్ర ప్రభుత్వంగాని, ప్రణాళికాసంఘంగాని చేసిన సూచనలకు అనుగుణంగా నడవడం భావ్యం ఇప్పుడు పన్నుల విషయంమాత్రం చర్చిస్తున్నాం అయితే పన్నులు వేసేటప్పుడు ఆవిధంగా "family" ఒక unit గా లేనప్పుడు ప్రభుత్వానికి ఎంత నష్టంవస్తుందో కూడా తెలుసుకోవాలి "లోటు బడ్జెటును భర్తీ చేసుకోడానికి ఎక్కువ ఆదాయము రావడానికీ పన్నులు వేస్తున్నాం" అని ఒకవైపు చెబుతూ ఎక్కువాదాయం రావడానికి సరైన మార్గం సూచించినప్పుడు దానిని ఎందుకు అంగీకరించకుండా వున్నారో తెలియజేయడంలేదు "భూములనుంచి ఎక్కువ ఆదాయము వచ్చేవాళ్ళపైన మేము వేయదలచుకోలేదు సాధారణమైన ప్రజలమీదనే పెంచుతాం అందువల్ల మేము చెప్పే socialism వల్ల చిన్నవాళ్లు benefit కారు పెద్దవాళ్ళ ఆదాయము కదలకుండా వుండేటట్లు, ఎన్ని సంస్కరణలు చేసినా ఏ పన్ను వేసినా వారికిమాత్రం దెబ్బ తగలకుండా వుండేటట్లు వేయాలి" అనే ఒక్క సమాధానమే కనబడుతుంది మేము

ఎక్కువ ఆదాయము రావడానికి ఎన్ని సూచనలను చేసినా మేము పన్నులకు వ్యతిరేకులమని ప్రభుత్వ పక్షంవారంటున్నారు పన్నులకు మేము వ్యతిరేకులముకాదు వున్నవాళ్లమీద పన్నులు వేయడానికి ప్రభుత్వమె వ్యతిరేకం Gradation అంగీకరించామని అంటున్నారు అంగీకరించినా ఎక్కువ భూములుగలవారిపై పడకుండా ఆ gradationను రూపొందించారు "ఎన్ని సూత్రాలు వచ్చినా, ఎన్ని gradationలు వచ్చినా, కేంద్ర ప్రభుత్వం, ప్రణాళికా సంఘం ఎన్ని సూచనలు చేసినా మేము అధికారంలో వున్నంతకాలం మీ ఆదాయానికి లోటురాదు, మీ మీద అదనపు పన్నులు పడవు" అని భూస్వాములకు అభయం యిచ్చేటట్లు కనబడుతుంది గాని వేరేమి కాదు అప్పుడే 20 ఎకరాలపైన విభాగాలు చేసుకుని వ్రాసుకుంటున్నారు ఈ gradation సూత్రాన్ని ఒప్పుకుంటే వారనుకున్న ఆదాయం కంటె ఎక్కువ రావడానికి అవకాశం వుంది కనుక దీనిని ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను

శ్రీ పి సుందరయ్య — అధ్యక్షా, నేను యీ సవరణను బలపరుస్తూ మాట్లాడుతున్నాను. ఇటువంటి సవరణే Explanationను ఆఖరున యిచ్చివున్నాను అందుచేత యిక్కడ అంగీకరించకపోతే అక్కడ Explanation లో రాకపోవచ్చుననుకుంటాను. అయినప్పటికీ Act లో రెండు స్థలాలలో వుండడం అవసరం అనె వుద్దేశ్యంతో ఇక్కడ కూడా బలపరుస్తున్నాను నిన్న మంత్రిగారు consideration stage లో మాట్లాడుతూ "సుందరయ్యగారు లెక్కలు యిచ్చారు, 5 కోట్లు వస్తుందని ఆశపడి లెక్కలు చూచాను" అన్నారు అయిదుకోట్లని నేను చెప్పలేదు. Select Committee లో 2 కోట్లని మాత్రమే చెప్పాను Select Committee లో నేనిచ్చిన minute of dissent లో ఆ రెండు కోట్లకు లెక్కలు వ్రాయడం జరిగింది 5 కోట్లు కావాలంటే యితర పన్నులు వేసుకోవచ్చు కాని మేము సూచించిన gradation ప్రకారం 2 కోట్లకు తక్కువ లేకుండా వస్తాయని చెప్పాము. మేమిచ్చిన లెక్కలు సరికావని మంత్రిగారు చెప్పగలిగారా అంటే, లేదు. "ఏదో యిన్ని రూపాయలు శిస్తు కట్టేవాళ్ళ మీద యీ రకంగా surcharge వస్తుంది, మేము మొత్తం యీ బిల్లునుంచి 16 లక్షలు లేక 23 లక్షల రూపాయల కంటె ఎక్కువ ఆశించడం లేదు" అన్నారు

వారు 23 లక్షలే ఆశించారో, యింకా తక్కువ ఆశించారో, ఈ Bill pass అయిన తరువాత యింకా తక్కువే సంపాదించగలరో లెక్కలు

రుజువుచేస్తాయి రెవెన్యూఫిర్కాలో పట్టాదారుని పేరుపై వున్న భూమిపై సర్చార్జి వేయటం జరుగుతోంది అందుచేత వచ్చే ఆదాయం రావటంలేదు ఇచ్చుకొనేశక్తిగల వారిపై ఈ సర్చార్జి వెయాలని పైకి చెప్పటమే జరుగుతోంది కాని ఆచరణలో వారిపై వేయటానికి ప్రభుత్వం తయారు కావటంలేదు. ఆంధ్రప్రదెశ్‌లో గల భూమి అంతకులెక్కలుతీసికోవాలని మెము చెప్పినా అలా తీసుకోవటానికి ఈ ప్రభుత్వం నిరాకరిస్తున్నది ఆంధ్రప్రాంతములోని వారు తెలంగాణాలోను, తెలంగాణాలోని వారు ఆంధ్రలోను భూములు సంపాదించుకొంటున్నారు Land Census Bill పై మాట్లాడుతూ మంత్రిగారు " ఇది ఆంధ్రప్రాంతానికి కూడా పరిమితంచేయటంవల్ల కొన్ని చిక్కులు వున్నాయి, ఈ బిల్లులో మాత్రం ఈ లెక్కలను తీసుకోము భూసంస్కరణల చట్టము తెచ్చేటప్పుడు వాటిని దృష్టిలో వుంచుకుంటాము " అని చెప్పారు పన్నులచట్టం వచ్చినప్పుడు ఎవరికి ఎంత భూమి వుంటుందో దానినిబట్టి పన్ను వెయవలసివుంటుంది ఎక్కువ భూమి వున్నవారు ఎక్కువ పన్ను చెల్లించవలసివున్నప్పటికి ఎవరికి ఎంత భూమి వున్నదీ లెక్కలులేవు కేవలం ఒక్క ఫిర్కాకు మాత్రమే లెక్కలు తెస్తామని మంత్రిగారు చెబుతున్నారు ఆంధ్రప్రదేశ్‌అంతట లెక్కలు తీయకపోయినా, జిల్లాకు అయినా, కనీసం ఒక తాలుకాలో అయినా లెక్కలు తీయమని మా సవరణలు వున్నాయి కాని వాటినికూడా మంత్రిగారు అంగీకరించటం లేదు మొత్తం ఆంధ్రప్రదెశ్ అంతటవున్న holdings పై కట్టవలసిన రేటు ప్రకారం సర్చార్జి కట్టవలసివుంటే ఒక్క ఫిర్కాకె లెక్కలు సేకరించటం వల్ల భూస్వామి తన మొత్తం holdings నులెఖ్ఖ కట్టకుండావుండడం జరుగుతున్నది ఒక భూస్వామి తనకువున్న భూమిని భార్యపేర వ్రాసినా, పిల్లలపేర వ్రాసినా అదంతా కలిపి లెక్కకు తీసుకోము, వెరువేరుగానే లెక్కలు తీసుకొంటామని మంత్రిగారు చెప్పారు దానివల్ల ఎక్కువ భూమిగలవారిపై ఎక్కువపన్ను వెయకుండా ఎంత తక్కువ వెయటానికి వీలు వుంటుందో అంతతక్కువ వెయటానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది 100ఎకరాలుగల వ్యక్తిని 10 ఎకరాలుగల వ్యక్తిగా కూడా చూపకుండా 5 ఎకరాలు గల వ్యక్తికి ఎంతపన్ను వేస్తున్నారో ఇతనికి కూడా అంతపన్ను వేసే ఈ బిల్లును సర్చార్జిబిల్లు అనటం ప్రజలను మోసం చేయటంతప్పితే మరొకటికాదని నేను మనవిచేస్తున్నాను ఈ బిల్లులోని లోపాల్ని చూపి, మా లెక్కలు చూపించినప్పటికి ఆ లెక్కలు సరికావని మంత్రిగారు

చెప్పారు 1953-54 సెన్సస్ లెక్కల ప్రకారం తెలంగాణాలో కుటుంబాన్ని బట్టి లెక్కలు తీయలేదు ఒక పట్టాదారునికి ఎంత భూమి వుందనేది మాత్రమే లెక్కవేయడం జరిగింది 1953 సెన్సస్ లెక్కల ప్రకారం ఆంధ్రరాష్ట్రములో ఏ గ్రామానికి ఆ గ్రామం తీసుకొని, ఆ గ్రామములో ఆ పట్టాదారునికి ఎంత భూమి వుందో లెక్కలు తీశారు రాష్ట్రం మొత్తం మీద ఎంతభూమివుందో ఈ రోజు మరల లెక్కలు తీస్తే 1953-54 లెక్కల కంటే ఎక్కువభూమి వారికుందనేసంగతి స్పష్టమవుతుంది కుటుంబములపేర లెక్కలు తీస్తే యింకా ఎక్కువభూమి వున్నట్లు స్పష్టమవుతుంది కాని అలా లెక్కలు తియటానికి ఈ ప్రభుత్వం నిరాకరిస్తున్నది ఈ లెక్కల ప్రకారం 10 - 20 standard acres తీసుకొన్నప్పుడు ఎకరానికి 10 రు॥ లు శిస్తు అనుకొన్నప్పుడు 100 రు॥ లు శిస్తుకట్టే వ్యక్తుల సాయికి సంబంధించి ఆంధ్ర ప్రాంతములో తెలంగాణాలోను వచ్చే లెక్కలను నేను సెలక్టు కమిటి రిపోర్టులో Minutes of Dissent లో 6వ పేజీలో ఇచ్చాను. అందులో నేను ఇచ్చిన లెక్కలు ఏ విధముగా తప్పని మంత్రిగారు చెబుతున్నారో నాకు తెలియటం లేదు 5 ఎకరాల మెట్ట 1 ఎకరం మాగాణికి సమానమని, ఒక ఎకరం మాగాణికి 10 రు॥శిస్తు అని వేసే అంచనా సరైనది కాదు మెట్టలో 0-2 0 నుండి రు॥ 8 0 0 వరకు వుంటుంది సగటున ఎకరానికి రు 2 0-0 తీసుకొని 10 రు॥ మాగాణికి అని సరిపెట్టటం సరికాదు మెరకకు, standard acre కు 5-0 0 శిస్తు వస్తే 2,18,00,000 కాకపోయినా 1 కోటి రూపాయలకు ఏ పరిస్థితిలోను తగ్గదు ప్రభుత్వం ఇచ్చిన లెక్కలలోని లోపాలనే నేను చెబుతున్నాను ఈ వున్న లెక్కలు వ్యక్తులకు సంబంధించినవి కుటుంబమునకు వున్నభూమి, రాష్ట్రంలోవున్న అంత భూమి ఈ లెక్కలలో చేరవు ఈ రెండు పెద్ద లోపాలు ఇందులో వున్నవి 1953—1954 సెన్సస్ ప్రకారం 100కి 200 రు॥ శిస్తు చెల్లించేవారు 1,50,000 మంది వున్నారని తెలుస్తున్నది వారికి దాదాపు 40,00,000 ఎకరాల భూమి వుంటుంది ఈ 40 లక్షల ఎకరాల భూమిపై నాల్గుకోట్ల శిస్తు చెల్లిస్తూఉంటే దానిపై సర్చార్జివేస్తే 2 కోట్లు వచ్చేదానికి ఆస్కారం వుంది కాని సుందరయ్యగారు లెక్కలు చెబితే అవి సరికావని మంత్రిగారు అంటారు రాష్ట్రం మొత్తం మీద లెక్కలు తీయకుండా భార్యపేర, పిల్లలపేర వ్రాసినా, దానిని లెక్కలోకి తీసుకొనకుండా, మాగాణి భూములను మినహాయించాలని ఈ ప్రభుత్వం చెబుతుంటే ఆదాయం ఎలా వస్తుందని నేను మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

ధనవంతులపైన పన్ను వెయటానికి నిరాకరించి పేదలపైననే డబ్బును సంపాదించటానికి ప్రభుత్వం ఈ బిల్లును తెస్తున్నది శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారి సవరణపై మాట్లాడుతూ మంత్రిగారు ఒక సంగతి చెప్పారు 100 రు॥లను మినహాయించమని, మాగాణి భూములను మినహాయించవద్దని చెప్పటం ఎందుకు 4వ వంతు మాగాణిపై కట్టేదానికి 1/4 సర్చార్జిపై కట్టాలి 3 వంతులు సర్చార్జి కట్టనవసరంలేదని మేము అన్నాము మాగాణినికూడా కలిపి 100 రు॥ శిస్తు కట్టేవారిని మినహాయించమని వారు చెప్పారు, మేము 40 రు॥ శిస్తు మినహాయిస్తున్నామని మంత్రిగారు చెప్పారు

Mr Speaker - Please confine to the amendment

శ్రీ పి సుందరయ్య - మెట్ట, మాగాణి విషయంకూడా family కి సంబంధించిన దానిలోనే వస్తాయి ఒక కుటుంబానికి మెరకభూమే వుంటే ఎక్కువ సర్చార్జి పడుతుంది

మిస్టర్ స్పీకర్ — తరువాత, explanation కు వచ్చినప్పుడు చూద్దాము

శ్రీ పి సుందరయ్య — మెట్ట భూములన్నింటి మీద పూర్తిపన్ను, సర్చార్జి వేయ డానికి, మాగాణిలో మాత్రం 4 వ వంతు తీసుకొని surchige ని calculate చేయడానికీ యిందులో ఉన్నది ఈ సందర్భంలో మరొక్క విషయాన్ని కూడా మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిఉంటుంది

మిస్టర్ స్పీకర్ — 12 వ అమెండుమెంటు వస్తుంది అప్పుడు మాట్లాడవచ్చును.

శ్రీ పి సుందరయ్య — ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, "బాగా మాగాణి భూములుండి, బాగా పంటలు పండి, guarantee వుండే భూముల మీద surcharge rate calculate చేయము, కేవలం, నికర మైన పంట లేకుండా, సరైన నీటివసతి లేకుండా పండితే పండినట్లు, లేక ఎండితే ఎండినట్లుగా వుండే మెట్టభూముల మీద మాత్రం తప్పకుండా పన్నులు వేస్తాము, సర్చార్జి లెక్క కడుతాము" అంటే యిది సోషలిస్టు సమా జానికి ఏ విధంగా దారి తీస్తుంది? హెచ్చు తగ్గులను తగ్గించేందుకు గాని, ఇచ్చుకోగలిగినవారి మీద అదనంగా వేసేందుకు గాని . ఇది ఏ ఒక్క సూత్రానికీ సంబంధించి రావడం లేదు. అందుచేత, ప్రభుత్వానికి నిజంగా ఆదాయం రావాలంటే, funds చేర్చినప్పుడే కాస్తో కూస్తో సమర్థించుకోడానికి

వీలుంటుంది, కాని యీ రీతిగా పన్ను మినహాయింపులు యిస్తూ "మీ యిష్టం వచ్చినట్లు బినామీలు చేసుకోండి. అందరి పేరా వ్రాసుకోండి. మేము రాష్ట్ర మొత్తం మీద లెక్కలు తీయము, ఫిర్కా మొత్తానికి లెక్కలు తీస్తాము భార్య పేర, బిడ్డలపేర ఉండే వేరే లెక్కలు తీస్తాము, అదనంగా రాదు" అనే వాదన అర్థంలేని వాదన అవుతుంది ఇది ధనవంతులను రక్షించే వాదన తప్ప ఇంకొకటి కాదని చెబుతూ ఈ సవరణను అంగీకరించాలని కోరు తున్నాను

శ్రీ టి లక్ష్మినారాయణ రెడ్డి (అనపర్తి) - అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు అస్త మానం "family" అంటున్నారు. ఇక్కడ joint family ని include చేసినట్లయితే Hindu Law ప్రకారం వచ్చే individual rights ను over-ride చేసినట్లవుతుంది అటువంటి అధికారం మనకులేదు Joint family లోని మెంబరులకు సంక్రమించిన ఆదాయాన్ని కూడా యిటువంటి బిల్లుల మూలంగా over-ride చేసే అధికారంలేదు, కాబట్టి యిది చేర్చి నట్లయితే, un-constitutional అవుతుంది ఇది లేని అధికారాన్ని పురస్కరించుకొని చేయడమే అవుతుందని మనవిచేస్తున్నాను

శ్రీ కె. వెంకటరావు - అధ్యక్షా, ప్రతిసబ్జక్టు మీద మళ్ళీ అన్ని విషయాలనూ పునరాలోచన చేయడం కాలహరణానికి కారణమవుతుంది ఈ subject కు సంబంధించినంతవరకు సభవారు అప్పుడే ఒకమారు ఓటుచేశారు Family అనేది previous amendment Family అంటే రెవిన్యూ మినిష్టరుగారు ఎక్కడ విపరీత అర్థాలు చెప్పివోతారో అని "నేను మళ్ళీ కుది మట్టంగా వర్ణించాన"ని యీ సవరణ ప్రతిపాదకులు చెప్పారు. ఈ సవరణకు సంబంధించినంతవరకూ కొత్త discussion ఏమీ లేదు Family base క్రిందనే పెట్టి surcharge వెయ్యాలనే సిద్ధాంతం ప్రభుత్వం అంగీక రించదని నేను యిదివరకే స్పష్టంచేశాను జవాబు చెప్పడంలో దానికి గల కారణాలనుకూడా చెప్పడం జరిగింది ఇప్పుడు మళ్ళీ చెప్పడం అనవసరం ఇప్పుడున్న విషయమల్లా దీంట్లోంచి తీసుకోదలచిన ఒక అభిప్రాయాన్ని మాత్రం నేను రద్దుచేయాలి నీటి రేటును తగ్గించి భాగ్యవంతులకు ఉపకారం చేయడం కోసం exemption పెడుతున్నాను అంటున్నారు దానికి కారణం మనవిచేశాను. నిన్నటి బిల్లులలో నీటి రేటును, 18¾ నుంచి 37 ½ కు 25 నుంచి 50 వరకూ హెచ్చు చేశాము. కనుక — దానిలో హెచ్చుచేసి దీనిలో

కూడా surcharge ని calculate చేయడం- యిది పేదవారికి help చేయడమో, భాగ్యవంతులకు help చేయడమో, నాకు తెలియదు కాని బరువు తగ్గించడం మాత్రం అవుతుంది రెండు రకాల levy వెయడం న్యాయం అనే సిద్ధాంతం మీద చేసినది కాని, ఎవరో భాగ్యవంతులున్నారని గాలిలో మేడలు కట్టుకొని, వారిని ఊహిస్తూవుంటే బొమ్మలు కనిపిస్తాయెమో, నాకు అర్థంకాదు నాకంటికి భాగ్యవంతులు అట్టే మంది కనిపించడం లేదు వారు చెప్పిన పద్ధతి ప్రకారం ఎవరో ఒకరి మీద పన్నువేసి, మిగిలినది వదలి పెడుతూంటే Surcharge Bill అక్కరలేదు, Commercial Crops Bill అక్కరలేదు ఈవేళ ఉన్నటువంటి land revenue system ను అనుసరించి కావలసినటువంటి రాబడి తీసుకొనే ఉద్దేశంతో యిదంతా జరుగుతోంది ఎవరికైనా యితర విధాలుగా వివిధాభిప్రాయాలుంటే వారి అభిప్రాయాలను వారే అట్టేబెట్టుకోవాలి కాని శాసనసభమాత్రం వాటిని అంగీకరించడానికి వీలుండదని మనవిచేస్తున్నాను సుందరయ్యగారు చెప్పిన rates గురించి అవి తప్పు అనే విషయం రేపు rates discussion వచ్చినప్పుడు యింకా కొన్ని వివరాలు చెబుతాను,

Mr Speaker -- The question is

In line 6 of clause 3, after the words "held by him" insert the following--

"and his family consisting of husband and wife, unmarried daughters, minor sons, son who attained majority but not yet partitioned or of mother and father or of any other relative dependent upon the landholder"

The motion was negatived

Sri M Nagi Reddy - I demand a division, Sir

The House then divided,

Ayes 42, Noes 94

The motion was negatived.

Sri P. Sundarayya - Sir, I beg to move

"In lines 6 to 8 of Clause 3, for the words "in a revenue firka in the Andhra area, and of all dry lands

held by him in a revenue circle in the Telangana area," substitute the words "State of Andhra Pradesh".

Mr Speaker Motion moved

* శ్రీ కె వెంకటరావు నేను మనవిచేసే విషయమేమిటంటే, 2, 3 విధాలుగా తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ ఒకటి మిగిలినది మామూలు జిల్లా ఒకటి, రెవెన్యూ ఫిర్కా ఒకటి, మూడు ఏకాలుగా amendments తీసుకొని ఓట్ డౌన్ చేయడమో, లేక అన్నిటినీకలిపి తిరస్కరించడమో ఏదో ఒకటి చేస్తే బాగుంటుంది ప్రతిదానికి wording, fullstop, కామాలతో idea ఏమీ మార్చలేనపుడు ప్రతీదీ declared amendment క్రింద తప్పకుండా అనవసరమేమోనని తమకు నేను submit చేస్తున్నాను నయాపైసలు, అవన్నీ కలిపి .

మిస్టర్ స్పీకర్ - ఈ విషయంలో మళ్లా నేనడగడం, వారు కాదనడంకంటె ఏదో పద్ధతిమీద పోతున్నాం కనుక దానికి, దీనికి సంబంధంలేదు "State of Andhra Pradesh" తరువాత District Taluk అవన్నీ వస్తాయి అందుచేత 59, 60, 73, సవరణలు తరువాత వస్తాయి ఇందాక family అనేది వచ్చినప్పుడు, అదికాదు అని Government అంటే దానికి చర్చ మళ్ళీ ruling యివ్వవలసి ఉంటుంది అవసరంలేదు కనుక 59, 60, 73 సవరణలనుకూడా సుందరయ్యగారు move చేస్తారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - 73వ సవరణ వేరే వస్తుందండి

శ్రీ పి. సుందరయ్య -అధ్యక్షా! ఈ సవరణను నేను బలపరుస్తున్నాను కుటుంబం అంతా తీసుకోకపోయినా శ్రీరామమూర్తిగారి సవరణ ప్రకారం కాని నా సవరణ ప్రకారం కాని, ఒక వ్యక్తినిగురించి తీసుకున్నా, ఆ వ్యక్తికి Revenue firkaలో అని కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా సరే భూమి ఉంటే ఆ భూమిని మొత్తంగా లెక్కవేసి, surcharge లెక్క వేయండి. తెలంగాణాలో అయితే మెట్టభూములు ఎక్కడ ఉంటే వాటన్నింటిని లెక్కలోకి తీసుకోండి 'ఆంధ్రప్రదేశ్ మొత్తంలో ఒక కుటుంబానికి' అని పెట్టమంటే త్రోసివేశారు. కనీసం వారన్నట్లు ఒక వ్యక్తిని తీసుకున్నప్పుడు, ఆ వ్యక్తిపేర, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మెట్ట, మాగాణి భూము లన్నింటిని లెక్కకట్టి అదంతా ఒకటిగాచూసుకొని దానికి అంతకూ surcharge వేయవలసి ఉంటుంది అనే దానిని అంగీకరించాలని కోరుతున్నాను

4 వ వంతు మినహాయింపు అనేదాని విషయం వేరే clause వచ్చినప్పుడు తీసుకుందాము అందుచేత యిపుడున్న Revenue tikaకు బదులుగా State of Andhra Pradesh అనేది పెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ - 59 వ సవరణ, గోపాలకృష్ణయ్యగారిది ఆంధ్రప్రదేశ్ అనే బదులు district అనేది

శ్రీ పి సుందరయ్య - జిల్లాను వేరే తీసుకొవాలండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అన్నది పోయిన, తరువాత జిల్లా అనేది, ఆ తరువాత తాలూకా అనేది, ఏస్తాయండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - ఏదైనాసరే ఆంధ్రప్రదేశ్ అన్నదాని తరువాత తీసుకోవచ్చు ఆంధ్రప్రదేశ్‌ను తీసుకుని దానిని vote down చేసినపుడు, అది పోయినతరువాత జిల్లా, జిల్లా పోయినతరువాత తాలూకా వరుసగా వస్తాయి

మిస్టర్ స్పీకర్ - District పోయినతరువాత తాలూకా వస్తుంది దానినికూడా move చేశారుకదా:

ఒక గౌరవసభ్యుడు - ఆంధ్రప్రదేశ్ అన్నదానిని discussion కి తీసుకొన్న తరువాత, అది Vote down అయితే అపుడు "district" అని ఉన్న సవరణను తీసుకుందాము ఇపుడు alternative proposals గా move చేస్తే అయిపోతుంది తరువాత voting కి పెడదాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అవన్నీ కలిపి discussion కు పెడితే అసలు force of argument లో కూడా తేడా ఉంటుందండి

శ్రీ కె వెంకటరావు - అసలు force లేదండి

శ్రీ ఎమ్ నాగిరెడ్డి - ఆంధ్రప్రదేశ్‌ను అంగీకరించడమో, అంగీకరించకపోవడమో తేలితే, district ను అంగీకరించవలసిన prominence ఏమిటో తెలుస్తుందండి.

మిస్టర్ స్పీకర్ - ఎలాగా ఒకదాని తరువాత ఒకటి ఓటుకు పెడుతాను

శ్రీ ఎమ్. నాగిరెడ్డి - వీటినన్నిటినీ కలిపి move చేసేటపుడు, ఈ ఆంధ్రప్రదేశ్, జిల్లా, తాలూకాలమీద ఒకేసారి ఒకేరకమైన information చెప్తూ argument చేయడానికి కష్టం

మిస్టర్ స్పీకర్ - "Andhra Pradesh" అన్నదానిని voting కు పెడతాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - On a point of order, Sir, నేను యిపుడు speech చేయడం లేదు ఇపుడు ఆంధ్రప్రదేశ్ అనే సవరణను voting కు పెడుతున్నారు దానికి similar గా 73 వ amendment ఉంది అది move చేయకుండా పోతే, అసలు దానిని చూడకుండా త్రోసి వేయడం జరుగుతుంది

మిస్టర్ స్పీకర్ - లేదు దానిసంగతి తరువాత చూద్దాం ఇప్పుడు amendment No. 58 ని ఓటుకు పెడుతున్నాను

Mr Speaker - The question is

"In lines 6 to 8 of Clause 3, for the words "in a revenue firka in the Andhra area, and of all dry lands held by him in a revenue circle in the Telangana area," substitute the words "State of Andhra Pradesh"

The motion was negatived

Sri Vavilala Gopalakrishnayya - I beg to move

"In lines 6 to 8 of clause 3, for the words 'a revenue firka in the Andhra area, and of all dry lands held by him in a revenue circle in the Telangana area', substitute the words 'a district'"

Mr. Speaker -- Amendment moved

* శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్షా, యిప్పుడు రాష్ట్రం మొత్తంలో కూడా పెట్టడానికి వీలులేదనేటట్లయితే కనీసం

శ్రీ పి నరసింగరావు - On a point of order, Sir, ఇపుడు "district" తీసుకున్నారు దానికన్న ముఖ్యమైనది, 9వ amendment ఉన్నది. దాంట్లో

తెలంగాణా, ఆంధ్ర పేరు వేరుగా ఉన్నది. కాబట్టి district కన్న ముఖ్యమైనది, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అని దానిలో ఉన్నది కాబట్టి మొదట దీనిని తీసుకొని, తదుపరి district అని ఉన్నటువంటి సవరణను తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

Mr Speaker - There is no point of order I am following the correct procedure

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అసలు రాష్ట్ర వ్యాప్తంగా దీనిని పెట్టకపోతే ఆదాయం రాదు కాని ఇపుడు రాష్ట్ర వ్యాపితమనే సమస్యను సభ తోసేసినది కనుక జిల్లా వ్యాప్తంగానైనా పెట్టకపోతే మనకు వచ్చే ఆదాయం పోతుంది ఉదాహరణకు-ఒక్కొక్క తాలూకాలో 5,6 firkaలు ఉంటాయి. ఒక్కొక్క ఫిర్కాను, అనుకొని ఇంకొక ఫిర్కా, లేకపోతే ఒక తాలూకాలోని ఒక firka ఇంకొక తాలూకాను, ఇంకొక జిల్లాను అనుకొని ఉంటూ ఉంటుంది అలాంటప్పుడు ఎవరికైనా పొలం ఒకతాలూకా సరిహద్దులో ప్రక్కనున్నతాలూకాలోని ఫిర్కాలో ఉన్నట్లయితే, అది boundaries లో ఉన్నట్లయితే, అది ఒక ఊరు సరిహద్దులోకి వస్తే, ఆ పొలం ఆ తాలూకాలో కాకుండా ప్రక్కనున్న జిల్లాలోని ఊరి సరిహద్దులో ఉన్నట్లయితే, అవతలి జిల్లాకు వెళ్ళేటటువంటి పరిస్థితి వస్తుంది అటువంటప్పుడు ఏమి చేయలేకపోతాము ఒక జిల్లాలో ఉన్నదానినంతా కలిపి లెక్కవేస్తే ఆదాయం ఎక్కువ కన్పిస్తుంది ఇపుడు శిస్తుచెల్లించే వారిలో పెద్దమొత్తంగా చూచుకొన్నట్లయితే 30 రూపాయలనుంచి 50 రూపాయల వరకు చెల్లించేవారు దాదాపుగా చెల్లిస్తున్న డబ్బు మొత్తం 14 లక్షల రూపాయలు, ఇది ఆంధ్రప్రాంతంలోని మొత్తం, single pattas కు సంబంధించినది అలాగే joint pattas కు 13 లక్షల రూపాయలు వరకు, అంటే మొత్తం రెండిటికీ కలిపి 27 లక్షల రూపాయలవరకు తేలుతుంది ఆ తరువాత తరతమాలలో చాలాతేడాలున్నాయి 27 లక్షల రూపాయలదాకా మనం మొట్టమొదటి base మీద వసూలుచేస్తాము. కాని, పైన వసూలు చేయడానికి వీలు లేకుండా పోతుంది అది రెండు ప్రాంతాలకు కలిసేటట్లయితే అసలు ఏప్రాంతంలోను కలువకుండా పోయేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది ఒకే ఫిర్కాలో ఎవరికైనా భూమి ఉన్నట్లయితే అవన్ని లెక్కలోకి వస్తాయి. కాని అదే firka area లో కాక జిల్లా border లో ఉండేటట్లయితే అవతలి జిల్లా account కి

పోతుంది అలాంటపుడు అతడు మొట్టమొదటి slab క్రిందకు వస్తాడు కాని highest slab క్రిందకురాకుండా ఉంటాడు దీనివల్ల ఆదాయం చాలా కుంటుపడుతుంది ప్రభుత్వానికి ఆదాయం కావాలన్నప్పుడు, ఆదాయం వచ్చే అవకాశం ఉన్నపుడు, ఆ ఆదాయాన్ని కూడా ఎవరివద్దనుండి రాబట్టబోతున్నారు ॰ అనెది గమనించాలి చిన్నవాళ్ళమీద పన్నులు వేయకుండా పేద ప్రజానీకం అంటే కోపం వస్తుందేమో - పెద్ద రైతాంగంమీద వెయడానికి మనం ఒప్పుకున్నాం ఆ principle ను ఒప్పుకున్నాము highest slab ఉండాలని మనం ఒప్పుకున్నాం కాని యిపుడు highest slab తప్పించుకొని వాళ్ళందరూ చిన్న slab లోకి వచ్చేసి, వాళ్లు యివ్వవలసినటువంటి అర్ధరూపాయ (50 నయాపైసలు) యిచ్చేటటువంటి జనం లేకుండా పోయే పరిస్థితి, దురదృష్ట సంఘటనలు ఏర్పడుతున్నాయి అందువల్ల నేను మనవిచేసేదేమిటంటే, ఎక్కువ ఆదాయం మనకు వచ్చేందుకు కనీసం జిల్లా వ్యాప్తంగా లెక్కలు తీసుకోవాలి అలాగ తీసుకోకపోయేటట్లయితే మనకు చాలా నష్టం వస్తుంది కనుక ప్రభుత్వం ఈనాడు వేసినటువంటి పంచవర్ష ప్రణాళికల దృష్ట్యా రావలసినటువంటి ఆదాయం చాలా ఎక్కువ వుంది క్రిందటి తడవ 46 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని ప్రభుత్వం లెక్కవేసింది కాని యిపుడు ఈ లెక్కలతోటే 56 లక్షల రూపాయలు వచ్చినట్లు వారు చెప్తున్నారు

శ్రీ కె వెంకటరావు - ఈ ఎమెండుమెంటును అంగీకరించజాలను

Mr Speaker -The question is

"In lines 6 to 8 of clause 3, for the words 'a revenue firka in the Andhra area, and of all dry lands held by him in a revenue circle in the Telangana area', substitute the words 'a district' "

The motion was negatived

Sri Vavilala Gopalakrishnayya -I demand a division, Sir

The House then divided

Ayes 42, Noes 84

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya -I beg to move

"In lines 6 to 8 of clause 3, for the words 'a revenue firka in the Andhra area, and of all dry lands held by him in a revenue circle in the Telangana area', substitute the words 'a taluk'

Mr Speaker - Amendment moved

Sri M Nagi Reddi - I beg to move

"In line 7 of clause 3, for the words 'revenue circle'- substitute the words 'revenue tahsil' "

Mr Speaker - Amendment moved

* శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్షా, ఒక జిల్లాలో ఒక పెద్దరైతుకు ఉన్న భూమినంతా లెక్కలోనికి తీసుకోవాలని చెప్పినా అంగీకరించలేదు ఐతే తాలూకా వ్యాప్తంగా ఒక ఆసామికి ఉన్న భూమినైనా లెక్కలోనికి తీసుకొని యీ పన్నును విధిస్తే చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను జమాబందీ అనేది తాలూకా వ్యాపితంగా జరుగుతుంది అంతేకాకుండా తాలుకా అనేది ఒక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్ ఐతే ఒక రైతుకు ఒక ఫిర్కాలో గల భూమిని మాత్రమే గణనకు తీసుకొని యీ పన్ను విధిస్తామనడంలో చాల పెద్ద భూస్వాములు తప్పుకుపోయే అవకాశమున్నది మనకు వచ్చే ఆదాయము చాలామట్టుకు తగ్గుతుంది కొంతమంది భూస్వాములకు రెండు, మూడు ఫిర్కాలు కలిసేచోట్ల పొలిమేరలలో భూములుండవచ్చు ఆ పరిస్థితులలో ఆ భూములేవీ లెక్కకురావు ఆ ఉన్న భూములు మూడు ఫిర్కాలలోకి చేరిఉండడంవల్ల ఆ భూస్వామి తక్కువ సిస్తు చెల్లించవలసి వస్తుంది కాబట్టి తాలూకా వ్యాపితంగా ఒక భూస్వామికిగల భూములను లెక్కలోనికి తీసుకొని యీ అదనం పన్నులు విధించడమువల్ల ప్రభుత్వ బొక్కసమునకు కొంత ఆదాయము ఎక్కువగా రావచ్చు

శ్రీ కె వెంకటరావు - ఈ విషయాన్ని నేను సానుభూతితో ఆలోచిస్తాను ఎమెండుమెంటు పెట్టవలసిఉంటే థర్డ్ రీడింగులో పెడతాను. యీ విషయమై ఆలోచించుకోవాలి. అందుచేత యీ సవరణను ఉపసంహరించుకోమని గోపాల కృష్ణయ్యగారిని కోరుతున్నాను

Sri Vavilala Gopalakrishnayya -I beg leave of the House to withdraw my amendment No 60 in the list

The amendment was, by leave of the House, withdrawn

Sri M Nagi Reddi -I beg leave of the House to withdraw my amendment No 61 in the list

The amendment was, by leave of the House, withdrawn

Sri P Narasinga Rao -I beg to move

1 "In line 6 of clause 3, delete the words 'in a revenue firka' "

2 "In line 7 of clause 3, delete the words 'in a revenue circle' "

Mr Speaker -Amendments moved

Sri M Nagi Reddi -1 In line 6 of clause 3 for the words 'revenue firka' substitute the words 'a district'

2 In line 7 of clause 3 for the words, 'a revenue circle' substitute the words 'a district'

Mr Speaker -Amendments moved

*శ్రీ పి నరసింగరావు - మూడవ క్లాజులోని 6,7పంక్తులలోగల "in a revenue firka" అనే మాటలను తొలగించవలెనని నేను సవరణలిచ్చాను యీ మాటలు తీసివేసినట్లయితే ఇది ఆ రైతుకు ఎక్కడ భూమిఉన్నా లెక్కకు వస్తుంది ఐతే యీ విధంగా రాష్ట్రంలో ఎక్కడ భూమిఉన్నా లెక్కలోనికి తీసుకోవాలని చెప్పడము వల్ల కొంత అడ్మినిస్ట్రేటివ్ డిఫికల్టీ తగ్గుతుందని చెపుతున్నారు అది యదార్ధముకాదని నేను అనుకుంటాను. రాష్ట్రవ్యాపితంగా భూములుండెవారు కొద్దిమంది ఉంటారు కనుక పెద్ద ఇబ్బందిలేకుండా యీ పన్నులను వసూలుచేయువచ్చు తెలంగాణాలో ఇదివరకే ల్యాండు పెన్సెస్ డిక్లేర్ అయివున్నాయి అదే విధంగా ఆంధ్రలో కూడా ల్యాండు పెన్సెస్ తయారవుతున్నాయి ఆ పరిస్థితులలో పెద్ద భూస్వాములందరి పైన వారికున్న అన్ని భూములను తీసుకొని పన్ను విధించ

దములో యిబ్బంది తొలగిపోతుంది ఎక్కువచోట్ల భూములున్నవారి పైన ఎక్కువ రేటు విధించవచ్చు అందువల్ల నేనుచెప్పిన సవరణలు pass చేసినందువల్ల ఏమీ ఇబ్బందిలేదు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - అధ్యక్షా, ఇది చాలా simple amendment ప్రభుత్వం ఈవిధంగా draft చేసి ఉండాల్సిన విషయంకాదు గతంలో ప్రభుత్వ బిల్సు చూచినప్పటికీ యీరకంగా drafting లేదు. ఎప్పుడు యీ సమస్య వచ్చినప్పటికీ, administrative difficulties ఉన్నవి అని మనకు సమాధానం చెపుతున్నారు దానికి నిన్న నేను చెప్పాను మంత్రిగారు ఏమీ సమాధానం చెప్పలేదు 1952 లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన బిల్లు—3 వ క్లాజులో ఉన్నదానిని చూడమని వారిని కోరుతున్నాను అందులో

> "The amount of land revenue payable by such holder for that year in respect of all the lands held by the holder in the State of Madras"

అని ఉన్నది ఆనాడు యీ administrative difficulties లేకుండా ప్రత్యేకంగా యీనాడు వచ్చికూర్చున్నవని అనుకోను 1954 లో సంజీవ రెడ్డిగారి ప్రభుత్వంకూడా—

శ్రీ కె వెంకటరావు - మళ్ళీ అవన్నీ ఎందుకు?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - నిన్న సమాధానం చెప్పలేదు కనుక, యివాళన్నా చెపుతారేమోనని

శ్రీ కె వెంకటరావు - చెప్పను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - చెప్పకపోతే మానివేయవచ్చు

శ్రీ కె వెంకటరావు - అధ్యక్షా! ఈ చర్చను విస్తృతంచేసి మళ్ళీ మొదటికివస్తే యీ సవరణలన్నీ ఎప్పటికి అవను? ఒక ప్రొసీజరు మనం అంగీకరించి follow కావాలి- "తాలూకా అనే" అమెండ్‌మెంట్‌నుగురించి ఆలో చిస్తున్నానని చెప్పాను మళ్ళీ జిల్లా అని, తాలూకా అని, రెవిన్యూఫిర్కా అని అంటే ఎట్లా? ఏదో ఒకచోట మనస్సుస్థిరం చేసుకొని ముందుకుపోవాలిగాని,

ఈ discussion ఎంతసేపు ? కనుక అనవసరమైన విషయాలు మనవి చేయవద్దని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ - ప్రతి మెంబరుకు తను మాట్లాడాలని, విషయాలు చెప్పాలని ఉంటుంది. ఇందులో జరుగుతున్నది నాకు ఎక్కువ ఏమీ కనబడుటలేదు However, I allow Mr. Venkateswarlu to speak for two minutes more

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - ఇప్పుడు తాలూకావరకు వచ్చి మంత్రిగారు మనస్సును స్థిరముచేసుకొన్నారు. ఇంకా మేము ఏమైనా చెప్పగలిగితే యింకొంచెము ముందుకు వస్తారని ఆశ 1954 లో పాస్‌చేసిన చట్టంలోకూడ "in respect of all the lands held by him in the State of Andhra" అని చెప్పియున్నారు అందువల్ల రాష్ట్రం మొత్తం మీద ఉండే భూములనన్నీ తీసుకోవాలని చెప్పే idea, ప్రతిపక్షంనుంచి వచ్చినది కాదు ఆనాడున్న ప్రభుత్వం ఆమోదించి బిల్లు రూపములో ప్రవేశపెట్టారు గోపాలరెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత, "Revenue Firka" అని పెట్టారు దానికి కారణం యింతవరకు చెప్పలేదు Administrative difficulties అనిచెప్పుట సరైన కారణంకాదు తాలూకా అని పెట్టుకున్నప్పటికైనా తాలూకా సరిహద్దులో యిటు గ్రామంలో కొంత భూమి, తాలూకా సరిహద్దు అవతల గ్రామంలో (అనగా యింకొక తాలూకా గ్రామంలో) ఒకే రైటుకు భూములు లేకుండా ఉన్నవని చెప్పగలరా ? ఉండటం సహజం అలాంటప్పుడు తాలూకా అని గీత గీస్తామంటే సక్రమంగా ఉండదు ప్రక్క గ్రామాలను కలిపినప్పుడే సక్రమమైన లెక్కలు వస్తాయి డబ్బుకావాలి, యీ బిల్లు సక్రమంగా అమలు జరిగి ఆదాయం రావాలి-అంటే ప్రక్క గ్రామాలను కూడ కలపవలసియున్నదని చెపుతూ, సోషలిస్టు పార్టీవారి సవరణను ఆమోదించవలెనని కోరుతున్నాను

Mr. Speaker :-The question is

1 "In line 6 of clause 3, delete the words 'in a revenue firka'"

2 "In line 7 of clause 3, delete the words 'in a revenue circle'."

The motion was negatived

Sri P Narasing Rao -I demand a division, Sir

The House then divided

Ayes 42, Noes 74

The motion was negatived

Mr Speaker -The question is

"In line 6 of clause 3, for the words 'a revenue firka', substitute the words 'a district'"

The motion was negatived

Mr Speaker -The question is

"In line 7 of clause 3, for the words 'a revenue circle', substitute the words 'a district'"

The motion was negatived

Sri P Sundarayya - I beg to move

For the existing Table in clause 3, *substitute* the following —

Amount of land revenue.	**Rate of surcharge**
Where the amount of land revenue payable is Rs 100 or less	Nil.
Where the amount of land revenue payable exceeds Rs 100 but does not exceed Rs 200	Ten naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 200 but does not exceed Rs 300	Twenty-five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds	Fifty naye paise in the rupee on the total land

Rs 300 but does not exceed Rs 500	revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 500, but does not exceed Rs 1,000	Hundred naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 1,000	Rupees two per every rupee on the total land revenue payable

Mr Speaker Amendment moved

Sri K L Narsimha Rao - I beg to move

For the existing Table in clause 3, *substitute the* following —

Amount of land revenue.	**Rate of surcharge.**
Where the amount of land revenue payable is Rs 50 or less	Nil
Where the amount of land revenue payable exceeds Rs 50 but does not exceed Rs 100	Three naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 100 but does not exceed Rs 150	Five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs. 150 but does not exceed Rs. 200.	Ten naye paise in the rupee on the total land revenue payable

Amount of land revenue.	**Rate of Surcharge**
Where the amount of land revenue payable exceeds Rs 200 but does not exceed Rs 300	Twenty five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 300	Fifty naye paise in the rupee on the total land revenue payable

Mr Speaker - Amendment moved

Sri M Nagi Reddi I beg to move

For the existing Table in clause 3, substitute the following -

Amount of land revenue	**Rate of surcharge**
Where the amount of land revenue payable is Rs 50 or less	Nil
Where the amount of land revenue payable exceeds Rs 50 but does not exceed Rs 100	Three naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 100 but does not exceed Rs. 150	Five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 150 but does not exceed Rs. 200	Ten naye paise in the rupee on the total land revenue payable

Where the amount of land revenue payable exceeds Rs 200 but does not exceed Rs 300	Twenty-five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 300 but does not exceed Rs 500	Fifty naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 500	Ninety nine naye paise in the rupee on the total land revenue payable

Mr Speaker - Amendment moved

Sri P. Narasinga Rao - I beg to move

For the existing Table in clause 3, *Substitute* the following —

Amount of land revenue.	**Rate of surcharge.**
Where the amount of land revenue payable is Rs 50 or less	Nil
Where the amount of land revenue payable exceeds Rs 50 but does not exceed Rs 150	Ten naye paise in the rupee on the total land revenue payable.
Where the amount of land revenue payable exceeds Rs 150 but does not exceed Rs. 250	Twenty five naye paise in the rupee on the total land revenue payable

Where the amount of land revenue payable exceeds Rs 250 but does not exceed Rs 400	Fifty naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 400	Rupee one in the rupee on the total land revenue payable

Mr. Speaker - Amendment moved

Sri G Suryanarayana (Gajapathinagaram - Reserved) - I beg to move

For the existing Table in clause 3, *Substitute* the following —

Amount of land revenue.	**Rate of surcharge.**
Where the amount of land revenue payable is Rs 25 or less	Nil.
Where the amount of land revenue payable exceeds Rs 25 but does not exceed Rs 100	Five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 100 but does not exceed Rs 200	Ten naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 200 but does not exceed Rs 350	Fifty naye paise in the rupee on the total land revenue payable

Mr. Speaker - Amendment moved

Sri G Ganga Reddi - I beg to move

For the existing Table in clause 3, *Substitute* the following —

Amount of land revenue.	Rate of surcharge.
Where the amount of land revenue payable is Rs 15 or less	Nil
Where the amount of land revenue payable exceeds Rs 15 but does not exceed Rs 100	Ten naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 100 but does not exceed Rs 250	Fifteen naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 250 but does not exceed Rs 500	Twenty-five naye paise in the rupee on the total land revenue payable

Mr. Speaker - Amendment moved

Sri Pillalamarri Venkateswarlu - I beg to move

In clause 3, for the existing Table *Substitute* the following Table —

Amount of land revenue.	Rate of surcharge.
Where the amount of land revenue payable is Rs 50 or less.	Nil

Where the amount of land revenue payable exceeds Rs 50 but does not exceed Rs 100	Ten naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 100 but does not exceed Rs 200	Fifteen naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 200 but does not exceed Rs 500	Twenty-five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 500 but does not exceed Rs 1,000	Rupee one in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 1,000	Rupees two in the rupee on the total land revenue payable

Mr. Speaker - Amendment moved

* శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు(చొప్పదండి) -అధ్యక్షా, సర్చార్జిబిల్లులో చాలా ముఖ్యమైన భాగము యీ షెడ్యూలు పన్నుల విధింపుయొక్క స్కేలుగురించి యీ షెడ్యూలులో చెప్పడం జరిగింది "మాగాణి భూములకు ఉన్న రెవిన్యూలో నాలుగవ భాగానికి మాత్రమే సర్చార్జి విధించబడుతోంది, మిగతా మూడు భాగాలకు సర్చార్జి పడదు " అని మంత్రిగారు చెప్పి, ప్రతిపక్షాలవారి సవరణను త్రోసివేయటం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో మాగాణి భూములకు గాక, ఒక్క మెట్టభూములపైననే సర్చార్జి విధింపబడుతుందని వారు చెప్పారు దానికి వ్యతిరేకమైన సవరణలను మంత్రిగారు త్రోసివేయటం

జరిగింది మంత్రిగారు సెలక్ట్ కమిటీలో యీ పన్నుల విషయం ఎత్తించే టప్పుడు చెప్పారు "మేము కొద్దిదినముల తర్వాత, ఇప్పుడున్నటువంటి పన్నులవిధానాన్ని పూర్తిగా సవరించి, భూమిశిస్తుకు యూనిఫార్మిటీ స్కేలు ఏర్పాటుచేసి మొత్తంఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్స్ పెడతాము ఒక గ్రేడెడ్‌టాక్స్ ప్రవేశపెడతాము అంతవరకు మాత్రమే యీ వెట్ అసెస్‌మెంట్ సర్చార్జి కమర్షియల్ క్రాప్స్‌పై పన్నులు ఉంటాయి తర్వాత అవన్నీ మార్చుకొని, రాష్ట్రమంతటికీ ఒకే విధమైన పద్ధతిలో, పన్నుల విధానాన్ని ఏర్పాటుచేస్తాము" అని మంత్రిగారు చెప్పారు ఎగ్రికల్చరల్‌టాక్స్ గ్రేడెడ్‌టాక్స్‌గా ఉండాలని అది ప్రోగ్రెసివ్‌టాక్స్ అని చెప్పటానికి వ్యతిరేకించేవారు సెలక్ట్‌కమిటీలోగాని, శాసనసభలోగాని ఎవరూ లేరు ప్రతి ఏడువున్న పన్ను వేయటం, యీ పన్నులపైన సర్చార్జివేయటం ఆ విధంగా డబ్బు చేకూర్చుకొనుటకు ప్రయత్నించటం సరైన పద్ధతి కాదు "ఇప్పుడు సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీని స్థాపిస్తామని, వాలా అభ్యుదయ సమాజాన్ని సృష్టిస్తామని, క్రిందివర్గాలను పైకి తీసుకువస్తామని, పైవర్గాలను క్రిందికు దింపుతామని" ప్రభుత్వం వారు అంటున్నారు వారు సోషలిస్టు పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు అంతేగాని, యీనాడు ఉన్నటువంటి పాతపద్ధతులను సవరించటానికి ఏమాత్రం ప్రయత్నించటంలేదు మంత్రిగారు "కొన్ని సంవత్సరాల తర్వాత, ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్ తీసుకువస్తామని, స్టెరియిట్ పన్నుల విధానాన్ని తీసుకువస్తామని" చెబుతున్నారు ఇదే వాదాన్ని అధికారపక్షం వారు సెలక్టుకమిటీలో చెప్పారు, యీ శాసనసభలోకూడ చెబుతున్నారు ఆచరణలో ఎన్నో చిక్కులు ఇబ్బందులు ఏర్పడేందుకు అవకాశాలు యీ బిల్లులో ఉన్నవి "ఇదే సంవత్సరం మాకు డబ్బుకావాలి, పునాసపంటలు పోయినా, వర్షాలు కురవక పంటలు చెడిపోయినా, కొన్ని ప్రాంతాలలో అధికవర్షాలవల్ల పంటలు దెబ్బతిన్నా, బడ్జెటులోటు పూర్తిచేసుకోవటానికి యీ సంవత్సరమే మాకు డబ్బుకావాలి, అందుచేత యీ పన్నులు వేయక తప్పదు" అని ప్రభుత్వంవారు అంటున్నారు "ఈ సంవత్సరం డబ్బు సంపాదించుకోవాలి, లోటుబడ్జెటు పూర్తిచేసుకోవాలి, కోటిన్నర రూపాయలు సంపాదించుకోవాలి అన్న ఉద్దేశమేతప్ప, పన్నుల రేట్లు ఎట్లా ఉండాలి, ఏ విధంగా గ్రేడెడ్‌స్కేల్సు పెట్టాలి,అన్నవిషయం ప్రభుత్వంఆలోచించటంలేదు తాము చెప్పే సోషలిస్టు సూత్రాలనైనా దృష్టిలో పెట్టుకోకుండా, ప్రభుత్వం పేద ప్రజానీకం మీద పన్నులు వేస్తోంది మేము సెలక్ట్ కమిటీలో కొన్ని

లెక్కలు యివ్వాము సెలక్ట్‌కమిటీ రిపోర్టులో స్పష్టంగా లెక్కలు కనబడుతున్నాయి ప్రభుత్వం పైవర్గాలవారిపైన పన్ను విధించాలి, ఏదోవిధంగా 150 లక్షలు సంపాదించాలనే ఉద్దేశంకాకుండా ఉన్నవారిపైననే పన్ను వేయాలి. ఒక వ్యాపారస్థుడు "నేను యీ సంవత్సరం ఇంతడబ్బు సంపాదిస్తాను, అందుకు ప్రయత్నమైనా చేస్తాను" అన్నట్లుగా, సాధారణ పద్ధతిలో ప్రభుత్వం ప్రవర్తించకుండా బాధ్యతతో వ్యవహరించాలి సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకోవాలనే సిద్ధాంతాన్ని ప్రచారం చేసుకొంటున్నటువంటి యీ ప్రభుత్వమునకు "ఏ వర్గంపైన ఎంత పన్నువేయాలి, ఎవరిమీద పన్నులు మినహాయించాలి" అన్న విషయాలపైన స్పష్టమైన అభిప్రాయం లేకపోవటం చాలావిచారకరము ప్రభుత్వంచెబుతూన్న సిద్ధాంతాలకు,ఆచరణలో అనుసరిస్తున్న పద్ధతులకు ఎలాంటిపోలికా, సంబంధం లేకుండా ఉన్నది అన్నది యీ బిల్లులోగల షెడ్యూల్ చూస్తే స్పష్టము అవుతుంది అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుటకు డబ్బు అవసరమై ఉంటుంది ప్రభుత్వానికి డబ్బు అవసరములేదని ప్రతిపక్షంవారు అనటంలేదు ప్రభుత్వం పన్నులు విధించరాదని ప్రతిపక్షం అనుకోవటంలేదు ఏ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా, ప్రోగ్రెసివ్ పద్ధతిలో, ప్రజలకు అనుకూలంగా ఉండే విధానంలో పన్నులు వేయవలసి ఉంటుంది అసలు పన్నులు లేకుండా చేయటం సాధ్యంకాదు కాని ప్రభుత్వం మోయలేని వారిపైన ఇంకా పన్నులభారాన్ని పెంచటం మంచిదికాదు ప్రభుత్వంవారు ఫిర్కాలో ఉండే మొత్తం భూమిమీద ఉన్న శిస్తు పైననే సర్చార్జి విధించబడుతుందని చెబుతున్నారు. ఫిర్కాలో ఉన్న భూమేకాదు మొత్తం రాష్ట్రంలో ఒకరైతుకువుండె భూమింతా లెక్కలోకి తీసుకొని సర్చార్జి వేయమంటే, అందులో ఎడ్మినిస్ట్రేటివ్ డిఫికల్టీస్ ఉన్నాయి" అని అంటున్నారు పైవర్గాలమీద పన్నువేస్తే వారు ఎగబెడతారని అంటున్నారు ఇండియన్ టాక్సేషన్‌వారి రిపోర్టులో చెప్పినట్లు, కోట్లు, లక్షలు సంపాదించేవారు ప్రతిసంవత్సరం 200 రు నుంచి 300 రు వరకు ఇన్‌కంటాక్సు ఎగవేస్తున్నారు "పై వర్గాలపై పన్నువేస్తే డబ్బురాదు, సామాన్య ప్రజలమీద పన్నువేస్తే ఎంతో ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది" అని అంటున్నారు కేవలం పేదప్రజలే ప్రభుత్వానికి హెచ్చుపన్నులు ఇస్తున్నారు పేదప్రజలు, సామాన్యప్రజలు, పటేల్, పట్వారీ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌లు, వెళ్ళి అడగ్గానే తమకు ఉన్నది కాస్తా ప్రభుత్వానికి ఇస్తారు. అటువంటి వారిమీద పన్నువేస్తే ప్రభుత్వానికి గ్యారంటీగా కోటి రూపాయలు వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వంవారు యీ పన్నులువేశారు "పైవర్గాల వారి

పైన పన్నులు వేయించే భారం మామీద పెట్టకండి వారిమీద పన్నులు వేసే శక్తి మాకులేదు, మేము పన్ను వేసినా వారు ఇవ్వరు, వారు పన్నులు ఎగవేస్తారు, వాళ్ళు ఎగవేసినా వారిపైన చర్య తీసుకోటానికి మాకు ధైర్యం లేకుండాఉంది" అని ప్రభుత్వం చెబుతున్నది సాధారణ ప్రజలమీద పన్నువేస్తే, ఆదాయం వస్తుందనే ఉద్దేశంతో ప్రభుత్వంవారు యీ పన్నులు వేశారు

అందువల్లనే మేము alternative గా సులభమైన మార్గము సూచిస్తున్నాము నూరు రూపాయలు కట్టేవారిని మినహాయించాలని ప్రతిపక్షమువారు చెబుతున్నప్పుడు అందులో ఏదోకొంతనిజము ఉంది తీరుతుందని ప్రభుత్వము గుర్తించాలి నూరు రూపాయలకు ఒప్పుకోకపోతే దేశములోని రైతుల యొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని నూరు రూపాయలు కాకపోయినా, 75 రూపాయలవరకైనా అంగీకరించటానికి మంత్రిగారు ఒప్పుకుంటే మంచిది అంతేగాని కేవలము ప్రభుత్వము కోరుతున్న flat rate ప్రకారము పేదరైతాంగము మీద పది రూపాయలు పెట్టి, మిగతా రైతులందరిపైన graded tax విధిస్తే, చిన్న రైతాంగము, మధ్యతరగతి రైతాంగము పైన ఎక్కువగా పన్నుల భారముపడుతుంది ఇది ఆదారణ యోగ్యము, న్యాయము కాదు పెద్ద పెద్ద భూస్వాముల మీద పడకుండా చేయడమే అవుతున్నది మధ్యతరగతి తులుపది ఎకరాలు, 15 ఎకరాలు గలవారు మినహాయింపులోనికి వస్తే వారువారికి వచ్చే ఆదాయములో ఏదైనా కొద్దిగానైనా మిగిలితే అది పెట్టుకొని వారికుటుంబమునకు అవసరమైనవస్తువులు,వ్యవసాయ పరికరములు కొనుక్కొటానికి వీలవుతుంది పరిశ్రమలు వృద్ధిచేయాలని ప్రభుత్వమువారు, ప్లానింగు కమిషనువారు చెబుతున్నప్పుడు రైతాంగము యొక్క ఆర్థికపరిస్థితి కొనుగోలుశక్తి వృద్ధి చెయవలసిన బాధ్యత ప్రభుత్వము పైన ఉన్నదని గుర్తించాలి ఇలాంటి పన్నుల విధానము వల్ల పేద రైతాంగానికి తమకువచ్చే ఆదాయము ఏమీ మిగలకుండాపోతున్నది వాళ్ళకు ఏ కొద్దిగానో మిగిలితే, అది పన్నులద్వారా ప్రభుత్వము తీసుకోవడముతప్ప, వారికి సహాయపడేటట్లు కన్పించదు అందువల్ల యీ పన్నుల విధానము కొంతవరకు సడలించి, పేద రైతులకు, మధ్యతరగతి రైతులకు ఉపయోగపడేటట్లుగా నూరు రూపాయల వరకు పన్ను మినహాయింపు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. ఈ విధానము అవలంబించక పోతే పెద్ద భూస్వాములు మరింత పైస్థాయిలోకి

పోవడము పేదరైతులు, మధ్యతరగతిరైతులు తమకు మిగిలినదికాస్తా పన్నులక్రింద యిచ్చివెయడము జరుగుతుంది దీనివల్ల వారు మరింత క్రింది స్థాయిలోనికి పోవడము జరుగుతుంది క్రిందిస్థాయిలోని వారిని మరింత అధ్వాన్నపు స్థితిలోనికి తీసుకొనిపోయేబదులు వారిని ఏ విధముగనైనా పై స్థాయికి తేవాలంటే, యీపన్నులు ఎక్కువగ వేయకుండా చూడాలి ఇది సోషలిజముకు దారితీయడము లెదు రైతుల ఆర్థిక పరిస్థితి బాగుచేయాలని ప్రభుత్వము ఉద్దేశ్యమే గనుక అయినట్లయితే, వాళ్ళమీద పన్నుల భారము లేకుండా చేయాలి ప్రభుత్వానికి డబ్బు కావాలంటే, Statistical Department వారిద్వారా లెక్కలు సేకరించాలి పెద్ద పెద్ద భూస్వాముల మీద ఎక్కువపన్ను వేస్తే, ప్రభుత్వానికి ఒక కోటి, కోటిన్నర రూపాయలు ఎక్కువగా రావటానికి అవకాశము ఉంటుంది ప్రతిపక్షమువారు తెచ్చిన సవరణలు అంగీకరించకుండా ప్రభుత్వము తమయొక్క విధానమునే అమలు జరుపుతూ పోతే, అది పాతపాట క్రిందకువస్తుంది కాదా ప్రతిపక్షమువారు, ప్రభుత్వ పక్షమువారు జాతీయ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఏదైనా ఒక మధ్యరకపు పన్నులను విధించే ఏర్పాటు అయినా చేయాలి ప్రభుత్వము యొక్క పన్నుల విధానము వల్ల జాతీయ అభివృద్ధి పెంపొందించటానికి వీలుకాదు పేదరైతులు, మధ్యరకపు రైతులు తమ ఆదాయములో కొంత మిగుల్చుకుని ఆర్థిక పరిస్థితి వృద్ధి చేసుకోవలసి యున్నది ప్రభుత్వమువారు యింకా ఏదైనా చిన్న adjustments తో పన్నుల విధానము సడలించాలని అంటున్నాను అందువల్లనే ఈ సవరణను నేను తీసుకుని వచ్చాను మంత్రి గారు కొంతవరకు పునరాలోచించాలని అంటున్నాను

శ్రీ కె యల్ నరసింహారావు - అధ్యక్షా, ప్రభుత్వమువారు surcharge పన్ను విధించదలచుకున్నప్పుడు పదిరూపాయలు చెల్లించేవారిని మాత్రమే మినహాయిస్తే యిది పేదరైతులకు ఏ విధముగాను ఉపయోగించదు మన రెవిన్యూమంత్రి కళా వెంకటరావుగారు మద్రాసులో రెవిన్యూమంత్రిగా ఉండినారు ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో కూడ రెవిన్యూవ్యవహారమే చూస్తున్నారు వారు ఆంధ్రప్రభుత్వములో ఉండగా పది రూపాయలు రెవిన్యూశిస్తు చెల్లించేరైతులను మినహాయిస్తామని అన్నారు, కాని యీనాడు దానిమీద సర్చార్జి మాత్రమే మినహాయించటానికి, ఎంతో ఆందోళనచేసిన తరువాత ఒప్పుకుంటున్నారు ఇది ఆంధ్రప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికిగూడ వర్తిస్తున్నది కాని తెలంగాణ ప్రాంతములో మెట్టభూమి విషయ

...కోసం. అంతకో మాగాణిభూమి విషయములోను ఎట్టిస్తుందన్నప్పుడు, 'ఏ తరగతి రైతులు యీ పదిరూపాయల మినహాయింపు క్రిందకు వస్తారు.' అనేది ఆలోచించవలసి ఉంటుంది ఈ పన్నులనుగురించి ఆందోళన చేయడము రాష్ట్రీయముగాని పరిస్థితులను బట్టి జరుగుతున్నది ఈ మినహాయింపు సంగతి మనము ప్రజలు ఎదుట జిల్లాలకు పోయినప్పుడు Public meetings లో చెప్పడము జరిగింది అలాంటి సందర్భములో ఏ ఏ తరగతి వారిని, ఎంత శిస్తు చెల్లించేవారిని మినహాయిస్తే, యీనాటి రాజకీయ పరిస్థితులను బట్టి ఏ తరగతివారిని మినహాయిస్తే దేశములోని రైతాంగము యొక్క ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది అనేది పరిశీలించవలసిన అగత్యము ఉన్నది ఈ విషయమును గురించి మా అభిప్రాయములు యిదివరకే ఎన్నోసార్లు ప్రభుత్వమునకు చెప్పడము జరిగింది నూరు రూపాయల వరకు చెల్లించే వారిని యీ అదనపు పన్నులనుంచి మినహాయిస్తే బాగుంటుందని సభ ఎదుట సవరణలు పెట్టియున్నాము మంత్రిగారు యీ సవరణను అంగీకరించకపోతే, కనీసము 50 రూపాయలు చెల్లించేవారినైనా మినహాయించి ఆతరువాత ఆ పైనఉన్న తరగతి రైతులమీద graded surcharge వేస్తూ, పై తరగతికి పోయేకొద్దీ ఎక్కువగా పన్నువేస్తె, అది మంత్రిగారు ఒప్పుకుంటె, ప్రభుత్వానికి ఎక్కువగా డబ్బు రావటానికి అవకాశము ఉంటుందని అన్నాము అలాకాకుండా చిన్నవారిమీద కూడా వేయాలని ప్రభుత్వము అనుకుంటూంటే, మేము యిప్పుడు యీ సవరణ తెచ్చాము. అయితే యాభై రూపాయిల లోపల పన్ను చెల్లించే రైతులు యీ అదనపు పన్ను భారమును మోపవలసివస్తే, వారు ఈ పన్ను చెల్లించగలరా అనే విషయము ఆలోచించవలసిన అవసరము ఉన్నది ఆంధ్ర ప్రాంతములో రెండు ఎకరాల మాగాణీ భూమి అటు తరువాత 10 ఎకరాల మెట్టభూమిగల రైతు యాభై రూపాయలు శిస్తు చెల్లించే రైతుగా పరిగణించబడుతాడు ఒక వేళ ప్రభుత్వము సూచించిన ప్రకారము పది రూపాయలకోపల శిస్తు అంటే ఒక ఎకరములోపల మాగాణీ భూమి ఉన్న రైతు కూడ యిందులోకె వస్తాడు ఒక ఎకరము మాగాణీ భూమి ఉంటేగూడ అతను సర్చార్జీ పన్ను తప్పనిసరిగ చెల్లించుకోవలసిన దుస్థితి ఏర్పడుతున్నది అదే విధముగ తెలంగాణాలో ఉన్న పన్నుల విధానాన్ని అనుసరించి నాలుగు, అయిదు ఎకరాల మెట్టభూమి ఉన్న రైతు కూడ Surcharge Tax చెల్లించేవారిలోకి వస్తాడు అన్నమాట అట్లా కాకుండా 50 రూపాయల వరకు మినహాయించేటట్లయితే, తాను స్వంత వ్యవ

సాయము చేయుకోవడము ద్వారా, తనయొక్క కనీస అవసరములవరకైనా సంపాదించుకోగల యోగ్యత కలిగిన సాధారణ రైతులు ఎవ్వరైతే ఉంటారో, వారిని మినహాయించాలని కోరుతున్నాము ఈసందర్భములో ఒక్క విషయము మాత్రము మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. కనీసము స్వంత వ్యవసాయము చేయుకుని, తన కుటుంబపోషణపరకైనా సంపాదించుకోలేనటువంటి వారిని రైతులక్రింద పరిగణించే దానికంటేవారిని వ్యవసాయ కూలీలు అంటేనే మేలు అలాంటివారి మీద గూడ పన్నులు వెసి వసూలుచేసే కొద్ది మొత్తముతో మనదేశములోని జాతీ యాభివృద్ధి ప్రణాళికలు సాధిద్దాము అని ప్రభుత్వము అనుకొవడములో పసలేదు ప్రభుత్వానికి ఎక్కువగ డబ్బువచ్చే అవకాశములు విడిచిపెట్టి చిన్న చిన్న రైతులు, పొట్ట కూటికి సరిపోయీ సరిపోకుండా సంపాదించుకునే కిష్ట జీవులమీద పన్నువేసి చిన్న చిన్న మొత్తములను వసూలుచేయదలిస్తే ఎంతమంది వద్దనుంచి యీ విధముగ పిడించి వసూలుచెస్తే, ప్రభుత్వానికి కావలసిన డబ్బు దొరుకుతుందని మంత్రిగారు ఆశిస్తున్నారు? కాబట్టి యీ విధానము సరికాదని తేలుతున్నది ప్రభుత్వమువారు "రెవిన్యూ ఫిర్కా" అని పరిమితి పెట్టారు ప్రతిపక్షము చెప్పిన సలహాలు యీ బిల్లు యొక్క మూడవ రీడింగుస్టెజిలో ఆలోచిస్తామని సానుభూతితో చెప్పారు. Revenue firka అని పెట్టినప్పుడు భూస్వాములు ఏ విధముగా తప్పించుకునిపోతున్నారో ఆలొచించవలసిన అవసరము ఉన్నది అంటేయీనాడు ఒకజిల్లాలొనేకాదు, తాలూకాలోనే కాదు, State-wide గా భూస్వాములు ఎక్కడెక్కడి భూములన్నీకూడ తమ గుప్పెట్లో పెట్టుకుని అనుభవించాలని అనుకుంటున్నారు. ఉదాహరణ చెప్పాలంటే, అటుఇల్లెందు తాలూకాలో, మానుకూరు తాలూకాలో, పాలవంచ తాలూకాలో,ఇటు నల్లగొండ జిల్లాలో భూస్వాములు అని పరిగణించబడుతున్న చెన్నారెడ్డి గారు ఉన్నారు అదేమాదిరి అనేక తాలూకాలలో భూస్వాములు చాలా భాగము భూములు తమ చేతులలో పెట్టుకుని అనుభవిస్తున్నారు వారందరు ఏక్లాసుక్రిందకు వస్తారోగాని వారు కూడ యీపన్నులు చెల్లించేటట్లుగ చేస్తే, ఆ రూపేణ ప్రభుత్వము తనయొక్క ఆదాయమును పెంచుకుని జాతీయాభివృద్ధి ప్రణాళికలు సాధించుకునే అవకాశముకలుగ వచ్చు అలాకాకుండా పేదప్రజలు మాత్రమే, ముందు ప్రభుత్వము దృష్టిలో పడినారని, వారిమీదనే అందరితోపాటు సమానస్థాయిలో పన్నులు వేసి వసూలుచేద్దాము అనే విధానము సరియైనదికాదు గనుక ఇలాంటి పద్ధతి

నుండి ప్రభుత్వము విరమించుకుని, ఎక్కువడబ్బు వసూలుచేయటానికి వీలుగ మేము సవరణ యిచ్చాము గనుక దానిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాము

శ్రీ పి నరసింగరావు - అధ్యక్షా షెడ్యూలు చూస్తే, అందులో ఒక gradation పద్ధతినిగురించి ఎక్కువగ చెప్పడముపరకె కనబడుతున్నది కాని, gradation అనేది ఏమీ లేదు పదిరూపాయలవరకు శిస్తు చెల్లించేవారికి Surcharge exemption యిస్తూ, పదిరూపాయలనుంచి ఒకేసారి నూరు రూపాయలవరకు పదమూడు నయాపైసలు చొప్పున, నూరు రూపాయల నుంచి అయిదు వందలవరకు ఇరవై అయిదు నయాపైసల వంతున, అయిదు వందలపైన యాభై నయాపైసల చొప్పున విధించడము జరుగుతున్నది ఒకవైపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అంతా కూడ ఒక యూనిట్‌గా తీసుకోక పోవడము, లేకపోతే కనీసము ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండు అయినా ఒక యూనిట్‌గా తీసుకోటానికి అంగీకరించకపోవడము, అది కూడకాక ఒక్కొక్క జిల్లా అయినా ఒక యూనిట్‌గా తీసుకోకపోవడము జరిగింది రెండవవైపున యిలాంటి slab rate వల్ల ఫలితము ఏమీఉండదు ఒక్క Revenue firka కాకుండా కనీసము తాలూకానైనా ఒకయూనిట్‌గా తీసుకుంటే, అయిదువందల రూపాయలు శిస్తు చెల్లించేవారు తాలూకా ఒక టింటికి ఒక్కరైనా దొరుకుతారా అనేది సందేహాస్పదము అట్లా చేయక పోవడము అర్థరహితమని చెప్పవచ్చు.

Surcharge అన్నది ఎటువంటి వాళ్ళమీద విధించాలి? దానిని గురించి Taxation Enquiry Commission వారు కొన్ని సిఫార్సులుచేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆ సిఫార్సులలో తమకనుకూలమైన వాటిని అంగీకరించి, వ్యతిరేకమైన వాటిని నిరాకరించడం జరిగింది. ఆ సిఫార్సులలో వారు "Surcharge రాష్ట్రప్రభుత్వంవిధించవద్దు, జిల్లా బోర్డులకు, పంచాయితీలకే వదలిపెట్టమ"ని ఖచ్చితముగా చెప్పారు. దానిని అంగీకరించలేదు వారు "Agricultural Income Tax విధించాలి" అనికూడా సిఫార్సు చేశారు. కాని మనమురాష్ట్రప్రభుత్వంవారు ఆ సిఫార్సును పాటించకుండా, యిప్పుడున్న Agricultural Income Tax ను తీసి వేస్తున్నారు. Surcharge వి జిల్లాబోర్డులకు వదలిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే గుత్తకు తీసుకుని ఒక graded పద్ధతిమీద విధించకుండా వున్నారు

Hyderabad Agricultural Tenancy Act ప్రకారం basic holding లేక family holding యొక్క నిర్వచనం యివ్వడం జరిగింది Family holding అనగా ఒక కుటుంబానికి సరిపోయే భూమి అని నిర్వచనం యివ్వడం జరిగింది ఆ నిర్వచనంతో మేము ఏకీభవించడం లేదు. ఆ నిర్వచనం ప్రకారం family holding అంటే కనీసం 50 ఎకరాల మెట్ట భూమి వస్తుంది దాని ఆదాయం 800 రూపాయల వరకూ వస్తుందని అంచనావుంది. 800 రూపాయల ఆదాయము లాభసాటి కాని వ్యవసాయం మీద వస్తుంది సంవత్సరానికి 800 రూపాయల ఆదాయము తోటి ఒక కుటుంబం ఉదరపోషణ పూర్తిగా చేసుకోలేని పరిస్థితి ఈనాడు వుంది అయితే నేను ప్రభుత్వానికిచ్చిన alternative schedule లో 50 రూపాయల వరకూ మినహాయించాలని కోరాను 50 రూపాయలు వరకు మినహాయిస్తే లాభసాటి కాని వ్యవసాయదారులను అనగా ఒక పూట కడుపునిండా అన్నం దొరకని వ్యవసాయదారులను మినహాయించినవారవుతారు కాబట్టి దీనివల్ల 50 రూపాయల వరకు మినహాయింపు తప్పకుండా యివ్వాలని కోరుతున్నాను తదుపరి ఒకేసారి 100 రూపాయల నుంచి 500 రూపాయల వరకు పెట్టారు దానికి బదులుగా 50 రూపాయలనుంచి రు 150 వరకు శిస్తుచెల్లించేవారి దగ్గర 10 నయాపైసలు చొప్పున, రు 150 నుంచి రు 250 వరకు 25 నయాపైసలు చొప్పున రు 250 నుంచి రు 400 వరకు 50 నయాపైసల చొప్పున, తదుపరి రు 400 పైన వున్నదల్లా ఒక రూపాయి చొప్పున వేసుకున్నట్లయితే ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా నెరవేరుతుంది అందుచేత 50 రూపాయల వరకు మినహాయించి నేను యిచ్చిన Scale ను ఒప్పుకున్నట్లయితే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం నెరవేరుతుంది దానివల్ల కొన్ని లక్షలమంది లాభసాటికాని వ్యవసాయ దారులు యీ Surcharge నుండి మినహాయింపబడే అవకాశం వుంది కాబట్టి నేను ప్రతిపాదించిన షెడ్యూలును సానుభూతితో ఆలోచించి తప్ప కుండా అంగీకరిస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి శ్రీరామమూర్తి — అధ్యక్షా, ఇంతవరకు మేము ప్రతిపక్షం తరఫున పన్నులను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్నారు అది వట్టి కట్టుకథ అనీ, అందులో నిజంలేదనీ యిప్పుడు తేలిపోతుంది. ఈ రోజున పన్నులు వేయమనే మేము చెబుతున్నాం ఎవరికైతే యివ్వడానికి శక్తివుందో ఎవరైతే ధనికులై వున్నారో, ఎవరైతే బడా భూస్వాములై వున్నారో, వారిమీద

పన్నులు విధించమని మేము చెబుతున్నాము సామాన్యమైన పేదవాడి కడుపులో చెయ్యిపెట్టి కదిపినట్లయితే వారికి రూపాయల సంచులు దొరకవు ఏత్నాల రాసులు రావు, అక్కడున్నవి దుమ్ములపోగులు, ఆకలిజ్వాలలు

శ్రీ కె వెంకటరావు - ధనవంతుల కడుపులో చెయ్యిపెడితే వారు చెప్పినవన్నీ వస్తాయా ?

శ్రీ వి శ్రీరామమూర్తి - దానికి మార్గం చూపిస్తాను పెద్దవాడిని పెంచడానికి చేసె ప్రయత్నం ప్రభుత్వం యొక్క పన్నులవిధానంలో కనపడుతుంది హెచ్చుఆదాయం వున్న భూఖామందులను వదిలిపెడుతున్నారు ఒక ప్రక్కన వారికున్న భూమిని దృష్టిలోకి తీసుకోడం లేదు ఒక తాలూకా దాటినట్లయితే దానిని పరిగణిచడం లేదు రెండో ప్రక్కన వారికున్న ఆదాయమును దృష్టిలో పెట్టుకోవడం లేదు వ్యవసాయాదాయము మీద పన్నుకూడా రద్దుచేస్తున్నారు మూడోప్రక్కనుంచి 10 ఎకిరాలలోపునున్న రైతులమీద పన్నులభారం వెస్తున్నారు అంతకుమించిన వారిమీద, వున్న భారాన్ని తగ్గిస్తున్నారు. నిజముగా ప్రభుత్వానికి ఆదాయము రావాలంటే, బడ్జటులో వున్న లోటును పూరించాలంటే ఏ కుటుంబానికైతే బడ్జటులో లోటువుందో అటువంటి పేద కుటుంబాన్ని మాత్రం వారు ముట్టుకోడానికి వీలులేదని, అదనంగా డబ్బున్న భూఖామందులను ముట్టుకోవాలని ప్రభుత్వానికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను ఒక ప్రక్కన కుబేరుడు మీదనున్నాడు రెండో ప్రక్కన కుచేలుడున్నాడు కుబేరుడు కులుకుతుంటే చూసి వూరుకున్నట్లయితే యీనాడు ప్రభుత్వం పెద్దవాళ్ళ పిడికిట్లో వుందని అందరూ భావిస్తారని మనవిచేస్తున్నాను, ధనవంతుల జేబులలో యీ ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను ప్రభుత్వం పన్ను వేయదలచుకుంటే వాళ్ళమీద వేయండి. అందుకు సిద్ధంగా లేరు ప్రభుత్వపన్నుల విధానం progressiveగా వుండాలి దేశంలోని అసమానత్వం పోయేందుకు ఆ విధానాలు సాధనం కావాలి ఈరోజు అసమానత్వాన్ని పెంచడంకోసం, పెద్దవారిని పోషించడంకోసం పన్నుల విధానాన్ని ఒక పనిముట్టుగా, ఒక పరికరంగా వినియోగించినట్లయితే సాంఘిక న్యాయంలెదు, సమతాధర్మం లేదు. వారు చెప్పే socialism అనేది ఉత్త కబుర్లు మాత్రమే, కేవలం ప్రజలను మోసగించేవి మాత్రమే అవుతాయి. అందుచేత ఆలోచన చేయమనండి సోషలిస్టు లక్ష్యాన్ని స్వీకరిస్తానవే ప్రభుత్వం, దేశంలో సమతాధర్మం కావాలని

కోరే ప్రభుత్వం, దేశంలో కనీసం అసమానత్వాన్ని తగ్గించడానికి పూర్తిగా పెద్దవారిమీద పన్నుభారం పెంచినట్లయితే భరించుకోడానికి శక్తిలేని, స్వయం సంపూర్ణంకాని కమతంకలిగి, గిట్టుబాటు కాక బాధపడే రైతులను పన్నుల భారంనుంచి తప్పించవచ్చును పెద్దవారిమీద ఆ బరువు వేయమనండి, అదే నా కోరిక

శ్రీ జి ఎల్లమంద రెడ్డి (కనిగిరి) - అధ్యక్షా, ప్రభుత్వం వారు యిచ్చిన షెడ్యూలులో వందరూపాయలు శిస్తు కట్టే ఆసామికి 500 రూపాయలు శిస్తు కట్టే ఆసామికి ఒకటే రేటు నిర్ణయించారు అది ఏమాత్రం సమంజసం కాదు మేము పెట్టిన షెడ్యూలులో gradation రెండు రకాలుగా యిచ్చాము వంద రూపాయల దగ్గర నుంచి 200 రూపాయలు, యీ రకంగా gradation వుంటే సాంఘిక న్యాయం అమలుజరగడానికి అవకాశం వుంది కాని 100 రూపాయలు శిస్తు కట్టేఅతని మీద 500 రూపాయలు శిస్తు కట్టే అతనిమీద ఒకే రేటు పెట్టడం ఏమాత్రమూ సమంజసము కాదు మినహాయింపు వచ్చినప్పుడు 10 రూపాయలు మొదలుకొని 100 రూపాయల వరకు ఒకే gradation పెట్టడం జరిగింది 50 రూపాయలు శిస్తు కట్టే రైతులమీద అధికపన్ను ఉండకూడదని మావాదన. అయినా యిదే రకంగా వేరు వేరు రూపాలలో Wet assessments పెంచడం ద్వారా commercial crops పై వేయబోయే పన్ను ద్వారా రైతాంగం మీద భారం పడుతుంది కాబట్టి కనీసం 100 రూపాయల శిస్తు కట్టే రైతాంగమును మినహాయింపు చేయాలనే మా సవరణ ప్రతిపాదించబడింది అందువల్ల కేవలం 3 gradations మాత్రమే పెట్టడం జరిగింది Gradations పెట్టడంద్వారా చాలామంది 10 రూపాయలు చెల్లించే రైతులతో పాటు 500 రూపాయలు శిస్తు చెల్లించే భూస్వామిని అదే grade లో పెట్టడం మూలకంగా ఏ దెబ్బ కొట్టినా యిద్దరికీ తగులుతుంది అయితే దానిని పెద్దవారు తప్పించుకోడానికి పూర్తి అవకాశం వుంది కాబట్టి ఈ gradation ను తప్పకుండా మార్చాలి మార్చినప్పుడు తక్కినవాటికి uniform understanding రావడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ గోపిడి గంగారెడ్డి - అధ్యక్షా, 15 రూపాయలవరకూ శిస్తు చెల్లించేవారిపై surcharge విధించకూడదని నా సవరణలో ఒక అంశము పదిరూపాయలకు 15 రూపాయలకు పెద్ద తేడాలేదని మంత్రిగారనవచ్చు కాని పదిలో

సగము అయిదు కలిపితె 15 అయింది అందుచేత సగము ఎక్కువ అవుతుంది ఈ 15 రూపాయలకు surcharge విధించరాదనీ, 15 నుంచి 100 రూపాయలవరకూ 10 నయాపైసలు, రు 100 నుంచి రు 250 వరకు 15 నయాపైసలు, రు 250 నుంచి రు 500 వరకు 25 నయాపైసలు అనీ నేను సవరణను తెచ్చాను ఈ చిన్న సవరణను ఒప్పుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ యస్. నాగిరెడ్డి - అధ్యక్షా, దీనిపై నేను రెండు సవరణలు ఇచ్చాను 16 వ సవరణ గురించి నా మిత్రులు ఎల్లమందారెడ్డిగారు మాట్లాడారు షెడ్యూల్ ప్రకారం ఎక్కువ శిస్తు కట్టే వారికీ, తక్కువ శిస్తు కట్టేవారికీ ఒకె 'మోతాదు' లో ఆ గ్రెడేషన్ రేటు వుందని స్పష్టమవుతున్నది 10రు లవరకో 50 రు ల వరకో మినహాయించినప్పటికీ మిగలా పన్నులనుండి, wet assessment కమ్మర్షియల్ క్రాప్స్ పై పన్నులనుండి సాధారణ రైతులు కూడా తప్పుకొనేటట్లుగా రు 100 వరకు మినహాయించమని మేము చెప్పాము దానిని ప్రభుత్వం అంగీకరించకపోతే ఈ 18 వ నెంబర్ సవరణను బట్టి కనీసం 50 రు లోపు చెల్లించే రైతాంగముపై ఈ సర్చార్జి పన్ను తగ్గించాలని చెప్పాము. Wet assessment లో 4 వ వంతు శిస్తును లెక్కలోనికి తీసుకొని సర్చార్జి విధించాలని అంటున్నారు కాబట్టి, మెట్ట రైతాంగమునకు కూడా ఆ అవకాశం వుండేటట్లుగా, 50 రు ల నుండి 100 రు ల వరకు 3 నయాపైసలు పెట్టినప్పటికి ప్రభుత్వం అనుకొన్నదానికన్నా తక్కువ రాదు Wet assessment మీద 4వ వంతు తగ్గించినపుడు మెట్ట ప్రాంతాలలోని వ్యాపారపంటలపై అదనపు పన్ను పడుతుంది కనుక మెట్ట, పల్లపు ప్రాంతాలవారందరికి ఇది వర్తించేటట్లుగా వుండటానికి నా 18 వ సవరణను అంగీకరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు - అధ్యక్షా ! ఈ బిల్లు అంతటిలోను ఇది ముఖ్యమైన క్లాజు దీనిలో మాది ముఖ్యమైన సవరణ ఇదివరకు చట్టమునకు, దీనికి భేదము ఏమిటంటే- ఈ బిల్లులో 10 రు॥ లోపు వారిని మినహాయించడం జరిగింది ఆదాయాన్ని రాబట్టటానికి రెండు మార్గాలువున్నవి ఎవరెవరు ఎక్కువ భరించగలరో వారిపైననే ఎక్కువ ఆదాయం రాబట్టటానికి ప్రయత్నించటం ఒకటి. అలాకాక సేల్స్‌టాక్స్ మాదిరిగా తలకు యింత పన్ను అని వేయటం మరొక పద్ధతి. మాకూ మంత్రిగారికి వీటిపైననే

అభిప్రాయ భేదాలు కల్గాయి ప్లాను జయప్రదం కావటానికి ఆదాయం కావాలని మంత్రిగారు చెబుతున్నారు మేమూ అదె చెబుతున్నాము కాని ఆదాయాన్ని చేకూర్చే పద్ధతిలో భిన్నమైన పంధాలు త్రొక్కవలసిన అవసరం వస్తున్నది రు 100 లోపు పన్ను చెల్లించేవారిని మినహాయించమని మేము సూచించాము దానికి మంత్రిగారు అంగీకరిస్తే సంతోషమే అంగీకరించక పోతే కనీసం 50 రు కట్టేవారికైనా మినహాయించమని చెప్పాము Wet assessment ఉన్నవారికి ఎక్కువ మినహాయింపు దొరుకుతుంది అదే అవకాశం equal గా డ్రై ఏరియా వారికి కూడా వుండెటట్లు చూడాలని శ్రీ నాగిరెడ్డిగారు ఇంతకుపూర్వమె చెప్పారు Wet assessment వారు డ్రై ఏరియాలోనివారికంటే ఎక్కువ సౌకర్యాలను అనుభవిస్తున్నారు వారింకా ఎక్కువ ఆదాయాన్ని గడిస్తున్నవారే అటువంటి వారిపై తక్కువ పన్ను పడేటట్లుచేసి, డ్రై ఏరియాలోనివారిపై ఎక్కువపన్ను వేయాలని ప్రభుత్వమువారు సూచిస్తే దానిని ఆమోదించటం కష్టము అది పార్షియల్‌గా వుంటుంది కనుక దానిని సవరించవలసిన అవసరంవుంది అందువల్ల wet అనే దానిని మినహాయించమని కోరాము సామాన్య రైతులపై భారం పడకుండా పెద్దరైతాంగముపైన పడాలనే ఉద్దేశ్యంతో ఒక సవరణను ఇచ్చాము. అది తరువాత వస్తుంది కనుక డ్రై ఏరియాలో వుండేవారికి కూడా కొంత మినహాయింపు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను ఈ wet assessmentను ఎందుకు మినహాయించినారో మంత్రిగారు తెల్పలేదు 956లో ఆంధ్రరాష్ట్రములో pass చేసిన యాక్టులో యీ wet assessmentను మినహాయించలేదు మరి ఈనాడు ఎందుకు మినహాయించినారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను మేము ఇచ్చిన సవరణను ఆమోదిస్తే ఏమీ తగ్గకుండా మొత్తం ఆదాయం రావటానికి వీలువుంటుంది. చిన్నవారిపై ఎక్కువ పన్నుభారం పడకుండా వుంటుంది కనుక మంత్రిగారు ఈ సవరణను ఆమోదించాలని కోరుతున్నాను

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య - అధ్యక్షా, తర, తమ భేదాలలో ఎట్లా పన్ను వేసి ఆదాయాన్ని రాబట్టాలనేది ప్రస్తుత సమస్య ఈ బిల్లు ప్రొగ్రెసివ్ టాక్సేషన్‌కు మూల ప్రాతిపదిక ఇదివరకు తెచ్చింది రిగ్రెసెవ్‌టాక్సేషన్‌గా వున్నా ఇదికూడా అంగీకరించండని మంత్రిగారు చెప్పారు. ప్రొగ్రెసివ్‌టాక్సేషన్‌గావుంటేఈప్రతిపాదనను అంగీకరించవచ్చును కానిక్రింద వారిపై తగ్గిస్తూ, పై వారిపై ఎక్కువపన్ను వేయటం అనేది ప్రొగ్రెసివ్‌టాక్సే

షన్ అవుతుంది కాని ఇక్కడ చిన్నవారినికూడా కలపటం జరుగుతోంది ఈ బిల్లులో 10 రు॥ల వారిని మినహాయించినందుకు ప్రభుత్వమును నేను అభినందిస్తున్నాను కాని అదివాలదు మద్రాసు గవర్నమెంటు మొట్ట మొదట ఈ బిల్లు తెచ్చినప్పుడు ఆ ప్రభుత్వంవారు 50 రు॥ల లోపు వారిని మినహాయించారు తరువాత క్రమేపి రు 100 0-0కి 0-4 0 రు॥300-0-0 లకు రు 0-8-0, 500-0-0లకు 0 12-0, 500 పైన 1-0 0కి 1-0-0 వేయాలని వారు ఉద్దేశించారు కాని మన బిల్లుతో 0-8-0 మించి వేయకపోవటం అనేది 50 0-0ల క్రిందకు ఒప్పుకోవకపోవటం న్యాయముగా లెదని మనవి చేస్తున్నాను 50 రు॥ల లోపు వాటిని మినహాయించి అంతకుపైన పెంచుతు రు 500లకు పైనవున్న వారిపై 1-0-0కి 2-0-0 వేసినా భారం అనిపించదు ఇవ్వగలిగిన లాహతు వారికి వుంటుంది పైగా ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు బిల్లును రద్దుచేయాలని కూడా చేస్తున్నారు శ్రీరాఘవేంద్రరావు వ్రాసిన దాని లోను, టాక్సేషన్ ఎంక్వైరి కమిషన్‌వారు వ్రాసిన రిపోర్టులలో రెండుపన్నులు వెస్తేనే మంచిదని సూచించారు ఏ land taxation వచ్చినా basicగా మనం వెళ్ళలెకుండా వున్నాము కనుక, ఇప్పుడువున్న basis మీదనే ప్రోగ్రెసివ్‌లో ఎక్కువ వేయమని వారు చెప్పారు అందువల్ల చిన్నవారిని మినహాయించి పెద్దవారిపై ఎక్కువ వేయటానికి రు 2 0 0 వరకు పెంచమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ - సుందరయ్య - అధ్యక్షా! మేము ఈ సర్చార్జి రేట్లను కన్సిస్టెంటు పద్ధతిలో సూచించాము భూమిశిస్తు నీటితీరువ కలిపి ఎకరానికి రు 13-8-0కు మించకుండా వుండెటట్లు wet assessment బిల్లును pass చేశాము 13-8-0 అని వున్నట్లయితే 50 రు మినహాయించినప్పటికీ 3 ఎకరాల మాగాణి వున్నవ్యక్తి సర్చార్జి చెల్లించవలసి వుంటుంది అందుచేత 50 రు మినహాయించాలని మేము సెలక్టుకమిటిలో వాదించాము Wet assessment ఎకరానికి 10-0-0 మించి వుండకపోతే 5 ఎకరాల మాగాణి వున్న వారిపై సర్చార్జి వేయకూడదనే సూత్రాన్ని అనుసరించి సెలక్టుకమిటిలో మేము వాదించాము మా సూచనలను త్రోసివేసి రు. 13-8-0 wet assessment ప్రభుత్వం నిర్ణయించింది తెలంగాణాలోను రు 18-0-0 వరకు వున్నవి. నూతన ప్రాజెక్టులక్రింద రు 20-0-0 వున్నది అందువల్ల వాటిని దృష్టిలో పెట్టుకొని 5 ఎకరాల మాగాణిభూమివున్నా, లేక దానికి సమానమైన మెరకభూమి వున్నా, అటువంటి వారిపై ఈ సర్చార్జి పడకూడదనే దృష్టితో రు. 100-0-0 అని మేము సూచించాము

ఈరకంగా 100 రూ ల మినహాయించడంవల్ల వచ్చేలోటును, ఎక్కువ భూమి ఉన్నవారి మీద, ఎక్కువ ఆదాయంవచ్చే వారిమీదా ఎక్కువ పన్నులు వేసి పూడ్చుకోవలసి ఉంటుంది ప్రభుత్వం చెప్పిన గ్రేడేషన్ కంటె మేము సూచించిన gradation system చాలా steep గా, ఆస్తి, ఆదాయం పెరిగే కొలదీ మరింతపన్నులు పెరుగుతాయి అనే రీతిగా ఉన్నది. $13\frac{1}{2}$ రు ల రేటు ప్రకారం 10 నుంచి 200 రు ల దాకా శిస్తుకట్టేవారు, అంటే 6 నుంచి 12 ఎకరాల మాగాణి ఉన్నటువంటివారు రూపాయికి 10 న. పైసల చొప్పున అదనపు సర్చార్జి కట్టాలి రు 200 నుంచి రు 300 ల శిస్తు కట్టేవారు అంటే 12 నుంచి 20 ఎకరాల వరకూ మాగాణి ఉన్నటువంటివారు రూపాయికి 25 న పైసల చొప్పున కట్టాలి తరువాత రు 300 నుంచి 500 రు లు శిస్తు కట్టేవారు, అంటే 20 ఎకరాలనుంచి 30,40 ఎకరాలలోపు ఉన్న వారు రూపాయికి 50 న పైసలు కట్టాలి రు 500 నుంచి రు 1000/ శిస్తు కట్టేవారు, అంటే 40 నుంచి 80 ఎకరాల దాక ఉన్నవారు రూపాయికి రూపాయి చొప్పున కట్టాలి అన్నారు 5 ఎకరముల మెరక ఒక ఎకరం మాగాణిగా పరిగణించినప్పుడు 80 ఎకరాల మాగాణి దాటినవారు రూపాయికి 2 రు లు కట్టినా నష్టంలేదని మేము యిక్కడ రేట్లు సూచించడం జరిగింది ప్రభుత్వం దీనిని అంగీకరించినట్లయితే ఏరీతిగా చూచినప్పటికిన్నీ తక్కువ ఆదాయం ఉండేది కాదు ఒక ఎకరంలోపు భూమి ఉండేవారు, అసలు భూమిలేనివారు పేదలని శ్రీ కళా వెంకటరావు గారు చెబుతున్నారు కాని మాదృష్టిలో 2 ఎకరాల మాగాణికిలోపున ఉన్నవారందరూ పేదలె 2 ఎకరాల నుంచి 5 ఎకరాల మాగాణీ ఉన్నవారిని సామాన్య రైతాంగం అని మేము వాడుతున్నాము పేద సాదలమీద ఎక్కువపన్ను పడకుండా, పైవారిమీదనే ఎక్కువ పడాలనే దృష్టితో మేము సూచించాము పైవారి మీద పడడానికి కుటుంబం అంతా సగటుగా తీసుకోమని వెంకటరావుగారన్నారు సర్చార్జికి ముఖ్యంగా మూడు సూత్రాలుండాలి కుటుంబం అంతా తీసుకోవాలనీ, వారికి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న భూమి లెక్కలు తీసుకోవాలనీ, అట్లా లెక్కలు తీసుకొన్న తరువాత 5 ఎకరాలలోపు మాగాణి ఉన్నవారిపైన కొద్ది మెరకభూమివున్న సామాన్య రైతాంగం పైన సర్చార్జి పడకూడదు అని ఉన్నది. కాని వారిమీద అదే రేటు పడుతోంది వారు పన్ను యివ్వకుండా చేయాలని మేము కోరడంలేదు. వారు భూమిశిస్తు నీటితీరువ యిస్తూనేఉన్నారు వారిమీద యింకా అదనపు సర్చార్జి వేయకూడదనీ, అంతకు మించినవారు యిచ్చుకోవాలనే దృష్టితోనే మేము ఆ రెండు సవరణలు పెట్టినాము లెక్కలు

కుటుంబంలోని ఒక వ్యక్తికి కాదు, ఆంధ్రరాష్ట్రం అంతా తీసికోవాలనీ కూడ మేము చెప్పాము ఆ రెండు సవరణలు పోయాయి తరువాత మెరక, మాగాణి అని కాకుండా మొత్తం ఆదాయం తీసుకోవాలన్నాము ఒక ఎకరం మాగాణి 5 ఎకరాల మెట్ట అనుకొన్నప్పుడు శిస్తు కూడా అదేనిష్పత్తిలో మాగాణి ఎకరానికి 10 రు లు తీసికుంటే మెరకకు 2 రు లు. తీసుకోవాలి rough గా ఒక ఎకరం మాగాణి 5 ఎకరాల మెట్టకు సమానం అంటున్నాము కాబట్టి మాగాణి, మెరక అనేదానికి శిస్తులో భేదాలు చూపించవలసిన అవసరంలేదు దానికి మంత్రిగారు "ఎట్లా అయితే ఏమి, ఇక్కడ మీరు మాగాణి తీసెయ్యాలంటున్నారు, మాగాణి మీద కలిపివేయమంటున్నారు మాగాణి మినహాయించి, దానిమీద 4 వ వంతుపన్ను మాత్రమే వేసి, మెట్టమీద అంతా కూడా వేస్తున్నాము ఎట్లా అయితేం, మీకు వచ్చే నష్టం ఏమిటి" అంటున్నారు. మేము యిందాకటినుంచి అనేక పర్యాయాలు చెప్పినట్లుగా కేవలం అధికంగా మెట్ట భూములున్న వారందరిమీదా దామాషాకంటె అదనం శిస్తు పడుతోంది, అయితే "మేము యిదివరకే నీటితీరువ పెంచాము, మళ్ళీ అదనంగా సర్చార్జి వేయడం ఎందుకు" అని మంత్రిగారంటున్నారు నీటితీరువవచ్చినప్పుడు క్రిందివారిపైన, పైవారి పైన ఒకే రకంగా, regressive tax ఒకటే ఉండకూడదు ఒకవేళ basic rates అందరిమీద వేయాలంటే, 10 రు॥లకు మించకూడదన్నప్పుడు దానిని ప్రభుత్వం నిరాకరించింది నిరాకరించి, 13½ను 20 రు॥ల దాకా పెంచడానికి తయారయింది పెంచారు కాబట్టి అందరిమీదా పెంచారు పైవారిమీద, క్రిందివారిమీదకూడా పెంచారు అట్లా పెంచినతరువాత 5 ఎకరాల మాగాణి లోపువారు మినహాయింపు క్రిందకు రాకూడదు 100 రు॥ల శిస్తు కట్టే వారిదాకా రాకూడదని, ఆ మినహాయింపును అంగీకరిస్తే ఆ తరువాత వచ్చే వారందరికీ gradedగా tax వేయడం న్యాయం. నీటి తీరువను చిన్నవారికీ, పెద్దవారికీ అందరికీ కలిపి యిదివరకే వేశాము, కాబట్టి యిప్పుడు నీటి తీరువ కట్టే వారిమీద కూడా మేము పన్ను వేయము, సర్చార్జి వేస్తామనడంలో అర్థ మేమంటే కాస్త హెచ్చించమనే పేరుతో 100 ఎకరాల మాగాణి వున్న వారిమీదా, బాగా ఆదాయం వచ్చేవారిమీదా సర్చార్జి రేటు పెరగకుండా తప్పించడానికే ఉపయోగపడుతుంది. అందువల్ల నీటి తీరువను ఎక్కువ చేసిన తరువాత, 100 రు॥లు మినహాయించిన తరువాత మాగాణిభూమి అయినా, మెరకభూమి అయినా 100 రు॥ల శిస్తు అంటే 10 ఎకరాల మాగాణికి మించి శిస్తు కట్టేవారిమీద నీటితీరువ పెంచబట్టి పన్నులు వేయ

వలసి వుంటుంది 10 ఎకరాలుదాటిన వారిమీదనే యీ అదనపు రేటు వెయాలని యీనాడు మేముప్రతిపాదించడం జరుగుతోంది ఇంతవరకుపెంచారు కాబట్టి చిన్నవారిమీద మళ్ళీ అదనపు పన్నులు వేయాలని మేము కోరడంలేదు చిన్నవారిమీద యిదివరకే పెంచారు, కాబట్టి, దానిపైన అదనపు పన్నులు వేయడానికి తయారవుతున్నారు కాబట్టి మేము 100 రు ల దాకా మినహాయింపు కోరడం జరుగుతోంది ఈ దృష్టితోనే మేము చెప్పినాము ఈ లెక్కలవల్ల ఆస్థి, డబ్బు తక్కువ వస్తుందని ప్రభుత్వం వారు అనుకొడానికి వీలులేకుండా, ప్రభుత్వం యిచ్చిన లెక్కల ప్రకారమే మేము calculations వెసి చూపించాము "ఈ లెక్కలలో ఏవో కొన్ని లోపాలున్నాయి వారు చెప్పబోయే లెక్కలు సక్రమంగా ఉన్నాయని" మంత్రిగారు చెబుతున్నారు వారు చెప్పిన లెక్కలు విన్న తరువాత యింకొక అవకాశం తీసుకొని వారి లెక్కలు సరిగా ఉన్నాయా, లెవా అనే చర్చల లోనికి పోవచ్చు ఇది మేము సూచించిన table లో ఉన్న విషయం అన్ని సవరణలు అయిన తరువాత దీనినైనా ఒప్పుకొనకపోతే అంతకంటె కొంచెం అయినా మినహాయిస్తారా, పోనీ యింకా కొంచెం మినహాయిస్తారా అనే బేరాలక్రింద జరుగుతోంది రు 100 లేకపోతే, పోనీ రు 50 అయినా అంగీకరిస్తారా, లేకపోతే, కనీసం రు 20 అయినా అంగీకరిస్తారా ? అదీ కాకపోతే ఆఖరికి గంగారెడ్డిగారు చెప్పినట్లు 15 రు ల కైనా మినహాయిస్తారా అని యీరీతిగా వరుసగా ఉంటున్నాయి ఈ విధంగా క్రిందివారిని ఎంతవరకూ మినహాయించడానికి వీలుంటుందో, అంతవరకూ మినహాయించడానికి మంత్రివర్గానికి అనేక సూచనలు చేయబడినాయి ప్రభుత్వాదాయం పెరగడానికి పై వారిమీద పన్నులు వేయడానికి అనేక అవకాశాలున్నాయి

"పై వారిమీద పన్నులు వేయడానికి మేము తయారు కాము క్రిందివారి మీద పన్నుల భారం తగ్గించడానికి మేము తయారుకాము క్రిందవారు, పైవారు అంతా ఒకటే అనే రకంగా చెబుతూ, క్రిందివారిమీద ఎక్కువ భారం మోపి పైవారిని తేలికగా వదలి పెడతాము, యిదే మా విధానం" ఇదే మా సోషలిస్టు సమాజం, యిదే మా రామరాజ్యం అని అనేకసార్లు ప్రకటిస్తున్నట్లే యింకొక సారి కూడ ప్రకటించడం తప్ప ఇంకొకటి కాదు ఇంతకంటే నేను చెప్ప వలసినదేమీలేదు

శ్రీ కె. వెంకటరావు:— అధ్యక్షా, నేను రామరాజ్యం సృష్టించిచేసినా, అభ్యుదయ ప్రజాశికలను సృష్టించి చేసినా నామిత్రుల దృష్టి మాత్రం యీదేశంమీద ఉండనేఉండదు. వారికి మాపద్ధతుల మీద నమ్మకంలేదు సోషలిజం అని

పిలవం౦ి రామరాజ్యం అని పిలవండి లేక యిది ప్రభుత్వానికి ఇష్టంలేదనుకోని వ్వండి--లేకపోతే వారు Opposition Benchesలో కూర్చోడం ఎందుకు పూతోనే కూర్చొని ఉండేవారు మేము అనుకున్నది కాదనడం వల్లనే వారు వ్యతిరేకపక్షంలో ఉడడం తటస్థిస్తోంది అందుచేత, rate of taxation, Surcharge Bill వీటికి రామరాజ్య స్థాపనకూ, సోషలిజం baseకూ ముడిపెట్టి ప్రతిరోజూ ప్రతి discussion లోనూ విమర్శిస్తేమాత్రం యిది లాభంలేనటువంటి పని అని నేను మనవిచేస్తున్నాను ఇక్కడేకాదు, బహిరంగంగా కూడా ఒకరిమీద ఒకరు విమర్శలు చేసుకుంటూనే ఉన్నాము ఎప్పటికో ఒకప్పటికి త్రోవతీసుకుంటుంది మారుతూంటుందికూడా' దానిని ఈనాడు మనం నిర్ణయించే పరిస్థితిలేదు, ఈ discussion కంతకూ ఒకటే కారణం Surcharge అనేది ఒక Income Tax కాదు ఇది ఎకరాలను లెక్కవేసుకుని దానిని బట్టి చేసేదికాదు దేశంలో యీనాడు అన్ని ఎకరాల మీదా ఒకేరకమైన పన్నులేదు ఇది మూడవ రకమైనది అసలుపన్ను అనేది ఒకటి ఉన్నది దానిని మార్చడానికి మనం ప్రయత్నంచేసినప్పుడు సుందరయ్యగారు చెప్పిన సవరణలన్నీ ఆలోచించవలసిన ఆవశ్యకత ఏర్పడుతుంది, కాని యీలోగారాదు ఏదో ఒకరకమైన సిద్ధాంతాన్ని యినాడు దేశంలో అమలులో పెట్టి అది రైటుఅయినా, తప్పయినా దానిమీద కొంచెం పుష్పమో, ఫలమో తీసుకుందాము అంటే - principles of taxation తీసుకొని వచ్చి ఇదంతా increase మీదో rates మీదో, gradation మీదో, పెట్టేటట్లు తిసుకురావడం, విమర్శ చేయడం, యిదంతా అంత అవసరమైన విషయమని నేను అనుకోను

ఈ సంగతికనుక వారు ఒప్పుకుంటే ఇంత తీవ్రమైన విమర్శనలను చేయవలసినటువంటి పరిస్థితి ఏర్పడేది కాదు అందువల్ల నేను మనవి చేసేది, ఇదంతా ఆలోచించుకొని చేసినపనే అని, ఏమైనా మార్పులు, అసలు పునాదులో కావలసి ఉన్నట్లయితే దానిగురించి వేరే చర్యలు తీసుకుందామని చెప్పాను దానికి సంబంధించిన విషయం శాసనసభ ముందుకు వచ్చినప్పుడు వారు యిపుడు చెప్పిన విషయాలన్నికూడా ఆలోచించుకొని ఏ రకంగా అసలు ఇల్లుకు పునాది మార్చాలి, అనేదానిని మనం చూసుకోవలసి నటువంటి ఆవశ్యకత ఏర్పడుతుంది. ఇంకొకవిషయం చెప్పదలచు కొన్నాను ఇప్పుడు దీనిలో 7,8 రకాల సలహాలనిచ్చారు. వీటన్నింటిని విమర్శించి చెప్పడానికి వ్యవధి, అవసరంకూడా ఉండదు. సుందరయ్యగారు,

ఇతరమిత్రులు Select Committee Report లో ఇచ్చినటువంటి dissent noteలో యిచ్చిన figures basగా తీసుకొనినట్లయితే Select Committee లో యిచ్చిన సలహాప్రకారం చేస్తే ఆదాయం రాదనేది ఒకటి మాత్రం నేను ఇప్పుడు చెప్పదలచుకొన్నాను దీనిలోకి యింకా deepగా వెళ్ళి ఇంకా చెప్పవలసిన అవసరం ఉండదు వీటికి సంబంధించిన లెక్కలు అన్ని తీసుకొని ఏదో ఒక Schedule తయారు చేయ్యగోవటం తటస్థించింది ఇప్పుడు వారు చెప్పిన లెక్కల ప్రకారం 218 లక్షల రూపాయలు వస్తాయి

The scales of surcharge rates proposed by them are indicated below

In respect of landholders owning

between 10 and 20 standard acres	10 N P
between 20 and 30 ,	25 N P
between 30 and 50 ,,	50 N P
between 50 and 100 ,,	Re 1/-
over 100 standard acres	Rs 2/-

In the Andhra area, the 'standard acre' is taken as that adopted during the Census of Land Holdings Operations held in 1953-54 In the Telangana area, 5 acres of converted dry acres have been taken as equivalent to one standard acre roughly It is implicit in the above proposals that surcharge should be levied on the entire land revenue payable including the entire assessment on dry and wet lands in both Andhra and Telangana areas

The Bill introduced by us however specifically exempts water rates and water rate portion of the assessment on wet lands for the levy of surcharge, in view of the separate measures providing for the increase in such water rates and water rate portion of such assessment. Under the Government measure, wet lands in Telangana will be totally exempt from the levy of surcharge

in view of the existing high rates of assessment on such lands in comparison with the similarly circumstanced lands in the Andhra area

In estimating the additional revenue likely to be derived as a result of the adoption of the rates of surcharge suggested by Sri Sundarayya and other friends, they have proceeded on the assumption that the average land revenue assessment for a standard acre is Rs 10/- This assumption does not seem to be borne out by facts It is true that for the purpose of the census on holdings undertaken in the Andhra area in the year 1953-54, an acre of wet land bearing an assessment between Rs 7-8-0 and Rs 10-0-0 was taken as equivalent to a standard acre Lands bearing different assessments were however not directly related to a standard acre on the basis of strict proportion For instance, (a) if strict proportion has been adopted as the basis, about 80 acres of dry land bearing an assessment of Re 0-2 0 per acre would have had to be taken as one equivalent to one standard acre because anything less would not have borne a total assessment of less than Rs 10/-. Actually, however, in the case of lands bearing an assessment of Re 0 2-0 per acre, only 5 1/3rd acres of such land was treated as being equal to one standard acre (b) The assumption made by our friends that one standard acre on an average bears an assessment of Rs. 10/- becomes evident when totals are concerned Thus, the total extent of land in the Andhra area in terms of standard acres is about 77 lakhs Sri Sundarayya's assumption is that a total amount of Rs. 7 7 crores should be derived in the Andhra area, but this is not an actuality. The total amount of land revenue as found in the budget-estimates for 1957-58 for the Andhra area is 678 lakhs. Of this amount about 80 lakhs represents arrears of inams assessment that

fell due during the previous years Deducting this amount, the total gross revenue comes to about 598 lakhs This sum however includes miscellaneous revenue, such as sale of forest produce, fisheries rentals peishkus of estates not taken over, arrears of surcharge amount due during the previous years receipts from quarries, sale of mineral produce amounts collected by the Government and payable to landholders of estates, etc On all the above items, no surcharge can be levied Taking all this into account, the net amount on which surcharge can be levied, so for as the Andhra area is concerned, even including the whole of the wet assessment and water rate could not possibly exceed 5 crores, while Sri Sundarayya's estimate would lead it to be Rs 7 7 crores.

In the Telangana area also, the assumption made does not seem to be justified According to Sri Sundarayya's assumption, the total extent of land in Telangana in terms of standard acres is 50 lakhs which, according to his assumption, should yield a land revenue amounting to Rs 5 crores Actually however, the total land revenue estimated to be derived in Telangana according to the budget estimates of 1957-58 is only Rs 3 37 crores This amount further includes various miscellaneous sums such as receipts on account of land registration, survey and settlement work on which no surcharge can be levied So even if the entire assessment on wet land is included in the land revenue for purposes of surcharge, in Telangana area also the total revenue would be far less than the figure assumed by Sri Sundarayya

వారు అనుకొన్నప్రకారం మా లెక్కలు సరిచేయ లేకపోవడంవల్ల ఆ basis మీద scheduleను మార్చవలసినటువంటి ఆవశ్యకత యిప్పుడు లేదని మనవిచేశాను, మామూలుబీద, భాగ్యవంతులు అనేటటువంటి

విషయాలన్నీ ఈ సందిర్భంలో ఊహించవలసినటువంటి విషయాలు కావు మొత్తంమీద మనం మార్చేటపుడు ఈ సందర్భంలో ఆలోచించి తక్కువ వాళ్ళపైన తక్కువ పడేటట్లుగా ఎక్కువ వాళ్ళపైన ఎక్కువ పడేటట్లుగా, అసలు basis ను మార్చడానికి యత్నం చేయవచ్చును అందుచేత ఈ amendmentsను అంగీకరించడానికి వీలులెదని చెప్తున్నాను

Mr Speaker - The question is

'For the existing Table in clause 3, *substitute* the following

Amount of land revenue	Rate of surcharge
Where the amount of land revenue payable is Rs 100 or less	Nil
Where the amount of land revenue payable exceeds Rs 100 but does not exceed Rs 200	Ten naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 200 but does not exceed Rs 300.	Twenty five naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 300 but does not exceed Rs 500	Fifty naye paise in the rupee on the total land revenue payable
Where the amount of land revenue payable exceeds Rs 500, but does not exceed Rs. 1,000.	Hundred naye paise in the rupee on the total land revenue payable.

